

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సంపుటి : 14 | సంచిక :81 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 21-03-2026 | పేజీలు :12 | వెల :03/-


**ధోనిపైనే చెన్నై సూపర్ కింగ్స్ ఆశలు**



# అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు

**●పంట నష్టంపై రెండో రోజూ సీఎం సమీక్ష..**

**●ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష..**

అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్షించారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అధికారులు తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్లు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. అలాగే, ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ల సమస్య తలెత్తకుండా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ, ఈవీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ ఇజ్రాయల్ యుద్ధంతో గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినక ముందే అప్రమత్తం కావాలని సూచించారు. ఫర్టిలైజర్లు, పెట్రోల్, డీజిల్ లోటు రాకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలకు ఎల్పీజీ సరఫరాలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఈరోజు(శుక్రవారం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధుల ధన్యవాదాలు.. సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఉగాది కానుకగా తాము సైతం ఊహించని విధంగా సూక్ష్మ, చిన్న మధ్యతరగతి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న 2021 వివిధ మున్సిపాలిటీలలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై సబ్కా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని అన్నారు. అలాగే రోడ్ల పనులు చేసిన వారికి, డీఎంఎఫ్, ఎస్డీఎంఎఫ్, వివిధ రాష్ట్రాల్లో పనులు చేసిన వారికి బిల్లులు విడుదల చేశారని తెలిపారు. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సవాళ్లలో సైతం ఉగాది పండుగ సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా బిల్లులు రాని కాంట్రాక్టర్లకు సైతం ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు చెల్లించాలని విజ్ఞప్తి



చేశారు. ఉగాది కానుక ఇచ్చినందుకుగానూ థాంక్యూ సీఎం సార్ అంటూ సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

# బడ్జెట్ ఆమోదం లేకుండా వేల కోట్ల ఖర్చు



మండలి చైర్మన్‌కు మల్లన్న ఫిర్యాదు. ఆర్థిక క్రమశిక్షణ ఉల్లంఘనపై తీవ్ర ఆరోపణలు. క్యాగ్ నివేదికల ఆధారంగా కీలక అంశాల వెల్లడి. విచారణకు, కఠిన చర్యలకు డిమాండ్ తెలంగాణలో గత పదేళ్లుగా శాసనసభ ఆమోదం లేకుండా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆరోపిస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ తక్షణ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం శాసనసభ ఆమోదం లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులు వినియోగించడం చట్ట విరుద్ధమని మల్లన్న పేర్కొన్నారు. అయినప్పటికీ 2014 నుంచి 2024 వరకు ఈ నియమాలను ఉల్లంఘిస్తూ భారీగా ఖర్చులు చేసినట్లు ఆరోపించారు. ఇది ఆర్థిక క్రమశిక్షణను పూర్తిగా దెబ్బతీసిందని అన్నారు.

# జనాభా గణనకు సన్నాహాలు



2027 జనాభా గణనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల ప్రణాళికలు సమర్థవంతంగా అమలు కావాలంటే ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. ఈసారి జనాభా గణనను పూర్తిగా ఆధునిక సాంకేతికతతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశగా మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల జాబితా మరియు గృహ గణన చేపడతారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో ప్రధాన జనాభా గణన నిర్వహించనున్నారు.

# రానున్న 24 గంటల్లో ఎపిలో వానలు




విజయవాడ : పశ్చిమ బంగాళాఖాతం సమీప ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా తీర ప్రాంతాలతోపాటు అంతర్గత ప్రాంతాల్లో కూడా మేఘావృత వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. రానున్న 24 గంటల్లో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు లేదా జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని చోట్ల తక్కువ స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

# బాటిల్ నీళ్లు..భగభగ



న్యూఢిల్లీ : ఇరాన్‌పై యుద్ధం కారణంగా దేశంలోని ప్రజలపై ఏదో ఒక రూపంలో కనిపించని భారాలు పడుతున్నాయి. నిత్యావసరాలైన పప్పులు, నూనెలు ఇలా ఎన్నో వస్తువులపై నిలువుదోపిడీ కొనసాగుతోంది. తాజాగా బిస్లరీ వాటర్ బాటిల్ ధరలూ భగ్గుమంటున్నాయి. ప్లాస్టిక్ బాటిళ్లు, మూతల ధరలు పెరగడంతో బాటిల్ నీటిపై 11 శాతం ధరను పెంచేశారు. దీంతో తక్కువ నీటి పన్ను రేటు వల్ల కలిగే ప్రయోజనం కాస్త తుడిచి పెట్టుకుపోయింది. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో స్వచ్ఛమైన నీరు ఒక వరం. ఇక్కడ 70 శాతం భూగర్భ జలాలు కలుషితమయ్యాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇప్పటికే చమురు ధర పెరిగింది. పరిశ్రమలకు అవసరమైన, ప్లాస్టిక్ బాటిళ్లకు కీలకమైన ముడి పదార్థం పాలిమర్ ధర సైతం పెరగడంతో మార్కెట్‌పై ఒత్తిడి ఎక్కువవుతోంది. దేశంలో అతిపెద్ద సంస్థ అయిన బిస్లరీ మార్కెట్‌లో మూడో వంతు వాటాను కలిగి ఉంది. దీంతో ఇప్పటి వరకు రూ. 216 (2.32 డాలర్లు)గా ఉన్న లీటరు పరిమాణం గల 12 బాటిళ్ల పెట్టె ధర సంక్షోభంతో ఇప్పుడు రూ. 240 (2.57 డాలర్లు)కు పెరిగింది. ''పక్షం రోజుల్లో ప్యాకేజింగ్ సామగ్రి ఖర్చులు 70 శాతానికి పైగా పెరగడంతో, ప్యాక్ చేసిన తాగునీటి ధర లీటరుకు రూ.20 చేరింది" అని బిస్లరీ సీఈఓ ఏంజెలో జార్జ్ ఒక టెక్స్ట్ సందేశంలో తెలిపారు.

# పీఎంకే రామదాస్‌తో శశికళ పార్టీ పొత్తు



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మరో కొత్త పొత్తు తెరపైకి వచ్చింది. ఎన్నికల వేళ 'ఆల్ ఇండియా పురట్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' పార్టీని స్థాపించిన వీకే శశికళ తాజాగా ఎస్.రామదాస్ సారథ్యంలోని పాట్టాలి మక్కల్ కట్చితో పొత్తు పెట్టుకున్నారు. తమ కూటమి తమిళనాడుతో పాటు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయనున్నట్టు రెండు పార్టీలు సంయుక్తంగా శుక్రవారంనాడు ఒక ప్రకటన విడుదల చేశాయి.

# రియాద్‌లో భారతీయుడు మృతి

**ప్రకటించిన ఎంబసీ**



రియాద్ : సౌదీ అరేబియాలో ఈ నెల 18న జరిగిన సంఘటనల్లో భారత జాతీయుడు ఒకరు మరణించాడని భారత ఎంబసీ శుక్రవారం ప్రకటించింది. ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది.

# అత్యంత సంతోషకరమైన దేశం ఫిన్లాండ్



116వ స్థానంలో భారత్ : హ్యాపీ ఇండెక్స్ నివేదిక న్యూఢిల్లీ : రోజు రోజుకు తీవ్రమవుతున్న సోషల్ మీడియా వినియోగం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో యువతకు ముప్పుగా పరిణమిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా ఫిన్లాండ్ అగ్ర స్థానంలో నిలబడిందని నివేదిక పేర్కొంది. వరుసగా 9వ ఏడాది ఈ ఘనతను సొంతం చేసుకున్న దేశంగా ఫిన్లాండ్ రికార్డు నమోదు చేసింది. మొత్తంగా 147 దేశాలతో నివేదికను విడుదల చేయగా, అందులో భారత్ 116వ స్థానంలో వుంది. గతేడాది 118వ స్థానంతో సరిపెట్టుకుంది.

# దేవుడి ఊరేగింపులో యువకుల ఉగాది సంబరాలు




దొర్నిపాడుమార్చి 19 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని యువకులు, ఉత్సవ విగ్రహాలతో దేవుడిని ఊరేగిస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పూచుకుంటూ ఉగాది సంబరాలు జరుపుకుంటున్నారు, ఉగాది పండుగ ప్రాముఖ్యతను గురించి పురోహితులుమాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజలకు కొత్త సంవత్సరంలో వచ్చే తొలి పండుగ అన్నారు, ఈ పండుగ మీకు ఆయురారోగ్య అష్టైశ్వర్య శాంతి చేకూరాలనిభగవంతున్ని కోరుకుంటే ఆయన అనుగ్రహిస్తాడన్నారు.

# ఉత్సాహంగా ఉగాది సంబరాల్లో కొత్త పల్లె యువకులు

**వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ట్రోఫీలు**

దొర్నిపాడు మార్చి 19 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ. కొత్తపల్లెగ్రామంలో క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో గురువారం పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో యువకులువివిధ క్రీడా పోటీలను ప్రశాంతవాతావరణంలో ఘనంగా పోటీలను నిర్వహించారు,ఈ కార్యక్రమంలోగ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ట్రాక్టర్ రివర్స్ పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకోగా, స్లో బైక్, స్లో సైకిల్ పోటీలు కూడా ఎంతో ఉత్సాహంగా సాగాయి. పోటీలను తిలకించడానికిగ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీదారులను ప్రోత్సహించారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్రికెట్ యూత్ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# నంద్యాల మీదుగా బెంగళూరు, కలకత్తాకు వారంతపు రెగ్యులర్ ట్రైన్

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఒక సంవత్సరం నుంచి స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా నడుస్తున్న రైలు నెంబర్ 02683/02684 సంత్రగాచి-ఎల్హంక-సంత్రగాచి కి నడుస్తున్న వారంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసు ట్రైన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి దక్షిణ మధ్య రైల్వే శాఖ 02- ఏప్రిల్ 2026 నుండి రెగ్యులర్ వారంతపు ఎక్స్ ప్రెస్ గా రైలు నెంబర్ 18063 ఉంటుందని రైల్వే అధికారులు సూచించారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు. ఈ రైలు ప్రతి గురువారం సంత్రగాచి(కలకత్తా)నుండి బయలుదేరి దువ్వాడ, విజయవాడ మీదుగా నంద్యాలకు మరుసటి రోజు శుక్రవారం మధ్యాహ్నం 3:15 గంటలకు చేరి, ఎల్హంక(బెంగళూరు) వైపు బయలుదేరుతుందని, . 18064 రైలు నెంబర్ ఎల్హంక లో ప్రతి శనివారం ఉదయం 4:50 నిమిషాలకు బయలుదేరి అనంతపురం, డోన్ మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం 1:00 గంటలకు చేరుకొని విజయవాడ, దువ్వాడ మీదుగా సంత్రగాచికి మరుసటి రోజు సాయంత్రం ఆదివారం 5 గంటలకు చేరుకుంటుందన్నారు. .ఈ రైలు మొత్తం ఏ.సీ బోగీలతో నడుస్తుందని, స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా ఉన్నప్పుడు ధర అధికంగా ఉండేది ఇప్పుడు రెగ్యులర్ రైలు కావడంతో 30% ధర తక్కువగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల మీదుగా కలకత్తా, బెంగళూరుకు వెళ్లే నంద్యాల పార్లమెంట్ రైలు ప్రయాణికులు, నంద్యాల జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# యువతకు 'ఉగాది' కానుక: నిరుద్యోగుల పాలిట 'కల్పవృక్షం' కూటమి ప్రభుత్వం

**20 నెలల్లోనే 6.28 లక్షల ఉద్యోగాల కల్పన 25 లక్షల లక్ష్యంగా అడుగులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు శ్రీ ప్రరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ నిజమైన కానుకను తెచ్చిపెట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, యువతకు భరోసా కల్పించడం పట్ల ఆమె ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగ చీకట్లకు చరమగీతం – ఉద్యోగాల జాతర గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగంతో అల్లాడిన యువతకు, కూటమి ప్రభుత్వం ఆశాదీపమైందని పార్వతమ్మ పేర్కొన్నారు. కేవలం 20 నెలల కాలంలోనే 6,28,347 ఉద్యోగాలను కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేశారు. ఇందులో భాగంగా: ప్రభుత్వ నియామకాలు: 30,607 (డీఎస్సీ, పోలీస్ నియామకాలు పూర్తి). మీవీజు రంగం: 2,48,906 మందికి ఉపాధి. పరిశ్రమలు & ఐటీ: దాదాపు 1.10 లక్షల ఉద్యోగాలు. జాబ్ ఫెయిర్స్: 1.46 లక్షల మందికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగాలు. భారీ లక్ష్యం.. పక్కా ప్రణాళిక వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగాల సృష్టి కోసం వివిధ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని ఆమె వెల్లడించారు. తాజా జాబ్ క్యాలెండర్లో: మెగా డీఎస్సీ: ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్. ఉన్నత విద్య: 3,000 జూనియర్ లెక్చరర్ పోస్టులు, యూనివర్సిటీల్లో 1,500 అధ్యాపక పోస్టులు. పోలీస్ & ఎక్సైజ్: 1,000 కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ. గ్రూప్స్: ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 కింద 600 పోస్టుల కేటాయింపు. గత పాలనపై ధ్వజం – జగన్ రెడ్డి యువత ద్రోహి గత వైసీపీ ప్రభుత్వం ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను నిలువునా ముంచిందని పార్వతమ్మ విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం నిరుద్యోగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, ఉపాధి లేక 4,100 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది భవిష్యత్తును జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. దివ్యాంగులకు పెద్దన్నలా 'చంద్రన్న' అభివృద్ధితో పాటు సంక్షేమానికి పట్టం కడుతూ ముఖ్యమంత్రి గారు సూపర్ సిక్స్ హామీలను తు.చ తప్పకుండా అమలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఉగాది కానుకగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ రూ.4 వేల నుండి రూ.6 వేలకు పెంపు వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమని కొనియాడారు. 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించడం, తోడుగా వచ్చేవారికి 50% రాయితీ ఇవ్వడం చంద్రబాబు మానవీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. మౌజమ్‌లు, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలతో ఆంధ్రరాష్ట్రంలోని అన్ని వర్గాల ఇళ్లలో నేడు ఆనందం వెల్లివిరుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు జేజేలు పలుకుతున్నామని పార్వతమ్మ ప్రకటనలో తెలిపారు.

# వైసిపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ దేశం సుధాకర్ రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన, మాజీ ఎంపీ పోచా





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల వైసీపీ సీనియర్ నాయకుడు, వైసిపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ దేశం సుధాకర్ రెడ్డి బైక్ పై వెళ్తూ గాయాలు కావడంతో నేడు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి నేడు దేశం సుధాకర్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నావూరు స్కూల్ లో పిచ్చుకల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




మార్చి 20/03/2026 నెల్లూరు జిల్లా లో పొదలకూరు మండలం లోని నావూరు గ్రామం లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నావూరు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో పక్షుల సంరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిచ్చుకల ప్రాముఖ్యతను వివరించారు.పిచ్చుకలు ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అయితే నగరీకరణ, కాలుష్యం, మొబైల్ టవర్ల ప్రభావం వల్ల వాటి సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నదని పేర్కొన్నారు. పక్షుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పిచ్చుకల సంరక్షణపై పోస్టర్లు,




నినాదాలు ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించారు. అలాగే పక్షులకు నీరు, ఆహారం అందించేందుకు గూళ్లు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ విజయ ప్రసూన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద చిన్న నీటి పాత్రలు, గింజలు ఉంచి పిచ్చుకలను రక్షించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ శంకర్, అనిల్



కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రతి గురువారం ఎముకలు, కీళ్ల ఉచిత ఓపిడి సేవలు: డాక్టర్ మహమ్మద్ రఫీ

**విజయవంతంగా ముగిసిన నెల రోజుల ఉచిత ఎముకలు, కీళ్ల వైద్య శిబిరం. నెల రోజులలో రెండు వేలకు పైగా రోగులకు ఉచిత ఓ పి డి చికిత్సలు అందించిన ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ. డాక్టర్ మహమ్మద్ రఫీ ని ఘనంగా సత్కరించిన ఐఎంఏ నంద్యాల.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ రంజాన్ మాసం పురస్కరించుకుని ఫిబ్రవరి నెల 18వ తేదీ నుండి ఈనెల 20 వ తేదీ వరకు నెల రోజులు పైగా పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో ఉన్న జి.ఎస్.ఆర్. ఆస్పత్రిలో ఎముకలు కీళ్ల ,ఓపిడి సేవలు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో శుక్రవారం జి.ఎస్.ఆర్. ఆస్పత్రిలో జరిగిన అభినందన కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావులు డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ అరిఫా బాను దంపతులను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గత నెల రోజులలో రెండు వేల మందిపైగా రోగులకు ఉచిత ఎముకలు, కీళ్ల ఓపిడి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేశామని, 40 మందికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. చాలామంది పేదలు భవిష్యత్తులో తరచూ చూపించుకోవలసిన అవసరం ఉన్నవారు ఉండడంతో, ఇకపై ప్రతి గురువారం జి ఎస్ ఆర్ ఆస్పత్రిలో ఎముకలు ,కీళ్ల ఓపిడి చికిత్సలు ఉచితంగా అందరికీ అందిస్తామని ప్రకటించారు. ఇది నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ నెల రోజులపాటు ఉచితంగా ఓపిడి చికిత్సలు అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి గురువారం నిరంతరంగా ఉచిత ఎముకలు, కీళ్ల ఓపిడి చికిత్సలు అందజేయడానికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆరీఫా బాను,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ప్రమోద్ గ్యాస్ట్రో, లివర్ కేంద్రం, వాణి కిడ్స్ ఆసుపత్రి ప్రారంభం

**ఆసుపత్రిని ప్రారంభించిన జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల పద్మావతి నగర్ స్టేడియం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రమోద్ గ్యాస్ట్రో లివర్ కేంద్రం,వాణి కిడ్స్ ఆసుపత్రి ని శుక్రవారం జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ప్రారంభించారు. మెడికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ, లివర్ సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ ప్రమోద్ రెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీవాణి గతంలో శ్రీనివాస జూనియర్ కళాశాల నిర్వహించిన భవనంలో నూతనంగా ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని హైదరాబాద్ హైటెక్ సిటీలో ఉన్న స్త్రీ, శిశు మెడికవర్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ రవీంద్రారెడ్డి ప్రారంభించారు. వివిధ ఓపిడి,ఎండోస్కోపీ విభాగాలను నంద్యాల ఈమె మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన రావు, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,గ్యాస్ట్రో ఎంటరాలజీస్ట్ డాక్టర్ భార్గవరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ సునీత లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ రెడ్డి,డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో గ్యాస్ట్రో మరియు లివర్ సంబంధిత మెడికల్ చికిత్సలు ,చిన్నపిల్లల చికిత్సల కోసం అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదనరావు లు మాట్లాడుతూ నంద్యాలలో అత్యాధునిక మెడికల్ గ్యాస్ట్రో, లివర్ ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఇదే ఆసుపత్రిలో చిన్న పిల్లల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇద్దరు వైద్యులు మంచి కళాశాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యులుగా ఉత్తీర్ణులై, ఏఐజి మరియు మెడికవర్ ఆసుపత్రులలో పనిచేసి తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుని నంద్యాలలో వైద్య సేవలు అందించడానికి రావడం ప్రశంసనీయమన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా నంద్యాల ప్రాంత ప్రజలకు మంచి ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన రావు, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి , నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ సునీత , ఉదయానంద గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ భార్గవరెడ్డి,డాక్టర్ వినోద్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి ,డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కార గ్రహీత గద్వాల సోమన్న" కు సన్మానం









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 20**

ప్రభుత్వం ఏటా ఉగాది పర్వదినం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషిచేసిన సామాజికవేత్తలు,కవులు, కళాకారులకు ఇచ్చే ఉగాది విశిష్ట పురస్కారాలలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి తెలుగు సాహితీ రంగంలో విశేషంగా సేవలందించిన ఎమ్మిగనూరు పట్టణ నివాసి, నందవరం మండలం, నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గణిత ఉపాధ్యాయుడు ప్రముఖ బాల సాహిత్యవేత్త, బాలబంధు "గద్వాల సోమన్న" గురువారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పురస్కారం అందుకోవడంతో శుక్రవారం దళిత నేతలు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపక అధ్యక్షులు,ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, ఎస్సీ బేడ, బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రకోట సంకుల మహాలింగప్ప తదితరులు ఆయన గృహంలో శాలువా, పూలమాలతో సన్మానించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటం అందజేసి గద్వాల సోమన్నకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ~ఆఙహెూ జి. ఆనంద్, ఎస్సీ బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, రిటైర్డ్ వీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండలంలో ఉగాది సందడి





**బండిఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 20:**

బండి ఆత్మకూరు మండలంలో ఉగాది పండుగ సంబరాల సందడిగా సాగింది. గ్రామాలలో ఎడ్ల బండ్లు కట్టుకొని చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ పిల్లలు పెద్దలు సందడి చేశారు. డప్పుల సందడుల మధ్య చిందులేసుకుంటూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చైత్ర శుద్ధ చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకునే ఈ ఉగాది పండుగ వసంత కాలపు ప్రారంభాన్ని కొత్త శకారాంభాన్ని సూచిస్తుంది. ఉగాది పండుగ రోజున ఉగాది పచ్చడి,పంచాంగ శ్రవణం కొత్త పనులకు శ్రీకారం చుట్టడం ప్రధాన సంప్రదాయాలు. ఉగాది పచ్చడి కి సంబంధించి చెప్పుకుంటే తీపి,పులుపు,కారం, ఉప్పు,చేదు,వగరు సమ్మేళనంతో చేసే ఈ పచ్చడి జీవితంలోని వివిధ భావోద్వేగాలను సమానంగా కష్టసుఖాలను స్వీకరించాలని బోధిస్తుంది. పండగ రోజున కొత్త బట్టలను ధరించడం ఇల్లను అందంగా అలంకరించడం ఉగాది ఆరంభమైన రోజుగా పదిగనించబడుతుంది ఆచరణ పరంగా ఉగాది మనిషి జీవితానికి నియమ శీలతను నేర్పుతుంది. పెద్దలను దర్శించి ఆశీర్వాదాలు తీసుకోవడం ద్వారా కుటుంబం మరింతగా బలపడతాయని పెద్దలు చెబుతూ ఉంటారు. సంప్రదాయ బద్ధంగా ఈ పండుగను మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలను సందర్శించి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. జిసి పాలెం లో బొల్లావు ఉత్సవం ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో బొల్లావు ఉత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి కంచర్ల శోభ, ఉప సర్పంచ్ కంచర్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాన్ని నిర్వహించారు. లింగారెడ్డి ఉత్సవ విగ్రహాన్ని తలపై పెట్టుకుని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్సవంలో పాల్గొని సమర్పించుకున్నారు.

# పట్టణ గ్రామీణ ప్రజలకు, పాత్రికేయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పల్లె వెలుగు జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా బ్యూరో, పల్లె వెలుగు దినపత్రిక యాజమాన్యానికి ప్రముఖ సీనియర్ పాత్రికేయులు పట్టణ, గ్రామీణ ప్రజలకు పాత్రికేయ మిత్రులకు బంధుమిత్రులకు సమస్త ప్రజలకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ సౌభ్రాతృత్వం సహనం దయాగుణాలను పెంపొందించే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తూ పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు ఆనందాలు వుండాలని అల్లాహ్ కరుణ అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుసేన్ తన శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తూరు దేవస్థానం అర్చకులకు ఉగాది పురస్కారాలు

**పాణ్యం మార్చి 20 పల్లె వెలుగు :**



మండలం పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం అర్చకులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెలుగువారి నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం ఆలయ ఈవో రామకృష్ణ, ఉగాది ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మిలటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది కలసి ఆలయ ప్రధాన అర్చకులు అయిన కంపమల్ల పుల్లయ్య శర్మ,వీరయ్య శర్మ వారిని శాలువ పూలమాలలతో పాటు రూ 10,116 నగదు పారితోషకం సమర్పించి వారిని ఘనంగా సత్కరించారు.వీరితో పాటు వేద పండితుడు రోహిత్ శర్మ వారిని కూడా సత్కరించారు.

# కవిత్వమంటే ...

పల్లె వెలుగు:

మౌనపు లోయల్లో ప్రతిధ్వనించే ఆత్మఘోష,
ఆలోచనలన్నీ ముడివేసే దారమే కవిత్వం.
పద సౌందర్య గుభాళింపుల వాక్యాల సమాహారం,
కలం కొనపై వికసించే అక్షర పారిజాతం!

కన్నీటి చుక్కలో దాగున్న మనసు వేదన,
బడుగు జీవి చేతిలో పోరాట శంఖారావం.
పిడికిలి బిగించిన కలం వర్షించే సిరావర్షం,
చీకట్లను చీల్చుకు వచ్చే అక్షరోదయం!

వాక్యాల వెనుక దాగున్న రహస్యం కాదు,
గుండె చప్పుళ్ల వెనుక వినిపించే జీవన రాగం.
పదం పదం కలిసి నడిచే గాంభీర్య సందోహం,
సమాలోచనలు వికసించిన ముద్రల వ్యూహం!

మట్టి గర్భంలో దాగిన మాటల తత్వాన్ని,
ఆది నుంచి అందిన పదాల పర్వాన్ని.
మనసు తన్మయత్వంలో పుట్టిన శిల్పాన్ని,
ఆకాశపు నీలిమలో విహరించే భావగర్భితం!

ప్రకృతి ఒడిలో పరవశించే పల్లవి,
సప్తవర్ణాలను నింపిన కుంచె సౌందర్యం.
మనసును కట్టిపడేసే పద లావణ్యం,
సమాజపు గాయాలకు పూసే లిపి లేపనం!

కవిత్వమంటే కేవలం రాత కాదు..
అది కాలం చెరిపేయలేని ఒక సంతకం.
కలకాలం నిలిచి ఉండే కావనపు శాసనం,
యుగాలు మారినా తరగని వాక్కుల నిధి!

నిశ్శబ్దాన్ని సైతం మాట్లాడించే ఒక అద్భుతం,
సందర్భానికి తగినట్లు తులతూగే సంపద.
భావితరాలకు సైతం బంధమై నిలుస్తూ,
నిత్య నూతనంగా విరసిల్లేదే నిజమైన కవిత్వం!

కొప్పుల ప్రసాద్ నంద్యాల....,

# కూటమి సర్కార్ కు రెండేళ్లు.. నిరుపేదలకు అందని ఇళ్ల స్థలాలు





తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈనెల 24 వ తారీఖున జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి . గోడపత్రికలను విడుదల చేసిన సిపిఐ నాయకులు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల సాయం అందించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 24న తహసీల్దార్ కార్యక్రమం వద్ద చేపట్టబోయే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పట్టణ సమితి ఆధ్వర్యంలో, పట్టణ నాయకుడు డి. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఊరూరా తిరిగి నిరుపేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ఆర్భాటంగా ప్రకటించి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఆ ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. గతంలో సిపిఐ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతంలో ఇళ్లు లేని లబ్ధిదారులతో 3 వేల మందికి పైగా స్వీయ అర్జీలు ఇప్పించడం జరిగిందని, అప్పట్లో అర్హులైన వారిని గుర్తిస్తామని చెప్పి ఇప్పుడు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేదల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, అందుకే గతంలో అర్జీలు ఇచ్చిన లబ్ధిదారులందరినీ కలుపుకొని ఈ నెల 24న రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒకవేళ 24వ తేదీ ధర్నా తర్వాత కూడా కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే, నంద్యాల పట్టణంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతుందని, హామీలు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, సిపిఐ నాయకులు మురళీధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సరోజమ్మ, రమిజా, రవణమ్మ తో పాటు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నూతన మహేంద్ర ట్రాక్టర్ ఆవిష్కరణ





ఆదోని రూరల్ పల్లె వెలుగు

పట్టణంలోని భారత్ ఆగ్రో ఏజెన్సీస్ డీలర్స్ నూతన టెక్నాలజీ కలిగిన మహేంద్ర యుఓ టెక్ ప్లస్ ట్రాక్టర్ ను షేక్ వహీద్ హుస్సేన్ ఆవిష్కరించారు. ముందుగా బిఎస్ఎన్ఎల్ టీఏసి మెంబర్ మల్లికార్జున రెడ్డి, భారత్ ఆగ్రో ఏజెన్సీస్ సిబ్బంది, రైతు సోదరులు జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులకు మరియు ట్రాక్టర్ వినియోగదారులకు మహేంద్ర నూతన టెక్నాలజీ ఎప్పటికప్పుడు పరిచయం చేస్తుందని టెక్నాలజీ లోను ప్రతి పనిలోనూ నెంబర్ వన్ అని అన్నారు. ఉగాది సందర్భంగా చాలా మంది రైతులు మహీంద్రా ట్రాక్టర్లను తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మన భారత్ ఆగ్రో ఏజెన్సీస్ మరియు భారత్ ఆగ్రో ఇండస్ట్రీస్ తమ కస్టమర్లకు ఎల్లప్పుడూ సర్వీసు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# మూల పెద్దమ్మ తల్లికి మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేములలో వెలిసిన శ్రీ శ్రీ మల్ల పెద్దమ్మ తల్లి ఆలయం భక్తులు భక్తితో కొలిచే వారికి కోరికలు తీర్చే కల్పవల్లిగా ఏదిక్కు లేనివారికి తానే సర్వమని ఆదుకునే దేవతగా పేరుగాంచిన శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బిడుదురు సీతారాం రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, పాణ్యం మార్కెట్ డైరెక్టర్లు షణ్ముఖ రెడ్డి, రమణారెడ్డి టిడిపి నాయకులు రమణారెడ్డి శ్రీ మూల పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చన, ఆకు పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ఆలయ అధికారి టి. హనుమంతరావు, ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి, పూలమాలతో, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, వర్షాలు సరైన ఒక సమయానికి కురిసి రైతుల సుఖసంతోషాలతో ఉండాలని మూల పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంటరామచంద్రారెడ్డి,సుదర్శన్ రెడ్డి, పంట వంశీధర్ రెడ్డి, పంట మదిలేటి రెడ్డి,గణేష్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భోగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంది



శ్రీనివాసులు, గిరిబాబు, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, రీసెంట్ ఆర్మీ జమాల్ బాషా, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి,నారాయణరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిజనవాడలో ఉగాది కోలాట సంబరాలు



దొర్నిపాడు మార్చ్ 20 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడుహరిజనవాడలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు మహిళలు కోలాట సంబరాలు చేసుకున్నారు, గురువారం వసంతాలు చల్లుకోవడంశుక్రవారం దేవతలకు ముక్కులు తీర్చుకోవడం వంటి కార్యక్రమాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు, రానున్న శ్రీరామనవమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడానికి మహిళలు ,చిన్నారులు కోలాట శిక్షణను పొందుతున్నారు కోలాట వేడుకలను తిలకించడానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలోహాజరై చిన్నారులకు అభినందనలు తెలిపారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాల







ప్రభుత్వం రూ. 45 కోట్లను విడుదల

ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

నందవరం పల్లె వెలుగు మార్చి 20

ఇఫ్తార్ విందులో హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధులు విడుదల చేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కొనియాడారు. గత ఆరు నెలల బకాయిలను రంజాన్ కానుకగా ఒకేసారి క్లియర్ చేస్తూ 10,000 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేశారని తెలిపారు. 5,000 మంది ఇమామ్‌లకు రూ.30 కోట్లు, 5,000 మంది మౌజన్‌లకు రూ.15 కోట్లు చెల్లించి పండుగ వేళ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారన్నారు. ముస్లిం సోదరుల ఆరాధ్య దైవం అల్లా ఆశీస్సులతో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, నందవరం మండల కన్వీనర్, కాసిం వలి, మార్కెట్ యార్డ్ చైర్మన్,



కురువ మల్లయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు, రైస్ మిల్ నారాయణరెడ్డి, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కొనసాగిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**పాణ్యం మార్చి 20 పల్లె వెలుగు :**

మండలం లోని ఎస్,కొత్తూరు గ్రామంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఎద్దుల బల ప్రదర్శన పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు.తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయరామి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ జయరామి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటివి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.రైతుల జీవితంలో అంతర్భాగమైన పశువుల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే ఈ పోటీలు యువతకు స్ఫూర్తినిస్తాయని, గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తిలకించి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.నిర్వాహకుడు మిలటరీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వృషభరాజముల ప్రదర్శన పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 9 జతల ఎద్దులు పాల్గొన్నాయని తెలిపారు.వాటిలో మొదటి బహుమతి శివకృష్ణ చౌదరి వేటపాలెం వృషభాలు నిర్ణీత సమయంలో 6600 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచి రూ, 100000 కైవసం చేసుకున్నాయి,రెండవ బహుమతి శ్రీనివాసులు రావు,మునుగోడు (అమరావతి) వృషభలు నిర్ణీత సమయంలో 6428 అడుగుల దూరాన్ని లాగి రెండవ స్థానంలో నిలిచి రూ,8000 కైవసం చేసుకున్నాయి,మూడవ బహుమతి శేషాద్రి చౌదరి వృషభాలు నిర్ణీత సమయంలో 6400 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానంలో నిలిచి రూ,60000 కైవసం చేసుకున్నాయి,అక్షర రెడ్డి వృషభలు



నాలుగో బహుమతి రూ 40000, చెన్నారెడ్డి మండలం వృషభాలు ఐదో బహుమతి రూ 20000,పల్లం దొడ్డి ఉసేని వృషభాలు ఆరో బహుమతి రూ 10000,గోన నరసింహారెడ్డి కోటకందుకూరు వృషభాలు ఏడవ బహుమతి రూ 6000, సునీల్ శెట్టి రాయచూర్ వృషభాలు ఎనిమిదవ బహుమతి రూ 5000, ప్రవీణ్ వృషభాలు రూ,4000 కైవశం చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఆర్గనైజర్స్,అంగాజాల కృష్ణ యాదవ్,ఎస్ కొట్టాల శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,బాణా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా భూములకు శాశ్వత పరిష్కారం





**ఉగాది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన**

**రైతు సంక్షేమం, భూసమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ**

**రైతు భరోసా, రుణమాఫీతో రైతాంగానికి అండ**

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం కట్టుబాటు**

**హైదరాబాద్, మార్చి 20**

తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూముల సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినం సందర్భంగా ప్రకటించారు. రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం, రైతుల సమస్యల పరిష్కారం తమ ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజుగా నిలబెట్టడమే తమ సంకల్పమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి పాల్గొన్న సీఎం, ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. రైతుల కోసం ఈ నెల 22న రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు ప్రకటిస్తూ, వ్యవసాయ రంగానికి మరింత బలాన్ని చేకూర్చే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, గతంలో అమలైన ధరణి విధానం వల్ల ఏర్పడిన ఇబ్బందులను గుర్తుచేశారు. రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేలా భూ వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నామని, సాదా బైనామా భూముల సమస్యను సమగ్రంగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ భూములపై ఎటువంటి అనిశ్చితి లేకుండా సాగు చేసుకునే పరిస్థితిని కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని సీఎం వివరించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు బోనస్ కూడా అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర గణాంకాల ప్రకారం దేశంలో అత్యల్ప రుణభారం కలిగిన రైతులు తెలంగాణలోనే ఉన్నారని పేర్కొంటూ, ఇది రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. ఇప్పటివరకు 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు రూ. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేసి, వారిని ఆర్థికంగా నిలబెట్టామని వివరించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఎకరాకు రూ. 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం కింద వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి పలు కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రైతులలో విశ్వాసం పెంపొందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభమని పేర్కొన్న సీఎం, పరిశ్రమలు, ఐటీ రంగాలు అభివృద్ధి చెందినప్పటికీ రైతుల పాత్ర కీలకమని అన్నారు. రైతులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ, సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యల వల్ల తెలంగాణ దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం మరింత పురోగమించాలని, పంటలు సమృద్ధిగా పండాలని సీఎం ఆకాంక్షించారు. రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కేలా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రముఖ జ్యోతిష్యులు పంచాంగ శ్రవణం నిర్వహించగా, వివిధ ఆలయాలకు చెందిన అర్చకులను సీఎం సత్కరించారు.

# భద్రాచలం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వాన పత్రిక**

**శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహణ**

**మార్చి 27న తిరుకళ్యాణ మహోత్సవం**

**భక్తులు భారీగా పాల్గొనాలని పిలుపు**

**మార్చి 20 (పల్లె వెలుగు ):**

: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. మంత్రి కొండా సురేఖతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఈ ఆహ్వానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 2 వరకు ఈ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా మార్చి 27న శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాలు భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరై స్వామివారి కృపాకటాక్షాలను పొందుతుంటారు. ఈసారి కూడా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, భద్రాచలం దేవస్థానం రాష్ట్రానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు.

# వ్యక్తి శక్తిగా ఎదిగి సమాజ మార్పుకు మార్గదర్శి కావాలి

పల్లె వెలుగు:
వ్యక్తి శక్తిగా ఎదిగి సమాజమార్పుకు మార్గదర్శి కావాలి
గతాన్నివదలద్దు గమ్యాన్ని మరువద్దు గతాన్ని మరిచిన వారికి భవిష్యత్తు ప్రశ్నార్థకం మూలాలు మరిచిన వారికి ముందుకు వెళ్లడానికి దారులు మూసుకుపోతాయి ఏఅంతస్తుపై నిలబడ్డామనేది ముఖ్యం కాదు ఎందుకు నిలబడ్డా మన్నదే ప్రధానం ఎన్ని మెట్లు ఎక్కామో గుర్తుంచుకోవాలి ఏ సమాజానకి సేవా చేశాం అన్నది ముఖ్యం కాదు ? సమాజానికి ఏమి సేవ చేసామో ముఖ్యం నీ చేతలు సమాజ చైతన్యానికి చేయూత నివ్వాలి. ఎంత మంది జీవితాలను ప్రభావపరిచాయో ముఖ్యం జాతి ఐక్యత సమైక్యత సంఘీభావానికి సానుకూలతను సమకూర్చాయా అన్నది ప్రధానం. వ్యక్తి స్వార్థం కన్న వ్యవస్థ స్వార్థం మిన్న వ్యక్తి భక్తి కన్న దేశ భక్తి గొప్ప. గత నాయకుల
త్యాగాలను మరువద్దు. వారు వేసిన పునాదుల మీద సమాజాన్ని నిర్మించి వారి కృషిని సంఘ సేవతో స్మరిస్తూ వారి ఆశయాల సాధనకు వారు చూపిన బాటన నడవాలి వారి మాటనునిలుపాలి వారు నెలకొల్పిన విలువలు గౌరవం, ఆత్మాభిమానంతో' జాతి సమైక్యత శక్తిని బలోపేతం చేసే పలు సామాజిక భాగ స్వామ్య కార్యక్రమాలు, గత నాయకుల సేవలను స్మరిస్తూ వారి మెమోరియల్ ఉపన్యాసాలు వారి పేరున అవార్డ్స్ బహుకరించే సదస్సులు చర్చలు నిర్వహించడం ద్వారా నేటి యువతరంలో సంఘ సేవాతత్పరతను కలిగించడం ద్వారా సంఘ సేవ అభివృద్ధికార్యక్రమాల నిర్మాణానికి పూనుకోవడం రాజకీయ నాయకత్వం కార్యాచరణ కావాలి.

ద్వితీయ శ్రేణి నాయకులను తయారు చేయాలి. త్యాగ శీలుర మాటే మన బాట కావాలి.వారు చూపిన మార్గంవదలద్దు సమాజ సేవ భూషణం కావాలి. కానీ భూషణం కావద్దు. సంస్థలు సంఘాలు వ్యక్తుల ఆత్మగౌరవాన్ని పెంచాలి. గతం లేకుండా వర్తమానంలేదు, వర్తమానం లేకుండా భవిష్యత్తు లేదు.చరిత్ర చదువాలి. గతచరిత్ర లేకుండా భవిష్యత్తు చరిత్రను నిర్మించలేము.

గతనాయకులు చేసిన సేవలు విస్మరించడం ఇప్పుడు మేమే చేసామనడం ఆహంకారానికి నిదర్శనం. ఆహంకారం వ్యక్తుల పతనానికి దారితీస్తుంది. పిల్లవచ్చి కోడి గుడ్డును వెక్కిరించినట్లుంటుంది.

చాలామంది ఒకటో రెండో పనులు చేసి సర్వం చేసినట్లు చంకలు గుద్దుకుంటారు. గతం మరిచిపోయి మేము అంతాచేసినట్లు డంకా భజాయిస్తారు అదివారిమూర్ఖత్వమే అవుతుంది.

ఆత్మీయత, అభిమానం, ఆదరణ,ఐక్యత, చైతన్యంతో హక్కుల రక్షణ కోసం వ్యక్తులు స్వచ్ఛంద సైనికులుగా ఎదగాలి.

నవసమాజాన్ని నిర్మాణానికి ఉద్యమించాలి వ్యక్తిలో సహనం ఓర్పు సంకల్పం త్యాగ శీలత ఉండాలి. ఒక పనితో వంద పనులు చేసినట్లు వక్రీకరించడం సరికాదు. అబద్ధాలు చెప్పడం సరికాదు. నమ్మకం ముఖ్యమైనది. చైతన్యం శాశ్వతమైనది. సంఘం మంటే బలం భరోసా భద్రత అనే మనోధైర్యం ఇవ్వాలి ఆత్మ స్థైర్యం అనే భవన నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలి

కుట్రలు కుయుక్తులు మానాలి భారత జాతి సౌభాగ్యానికి స్వయం స్వమృద్ధికి సుస్తిరాబివృద్ధికి సామాజిక ఉన్నతితో సమాజంలో వ్యక్తి ఆత్మ గౌరవాన్ని ఇనుమడింప చేసే గమ్యాన్ని మరువద్దు. సంస్థలు రాజకీయాలకు అతీతంగా బలమైన సాంఘిక ఆర్థిక శక్తిగా ఎదగడానికి దోహదపడే దీర్ఘ కాలిక సామాజిక ఆర్థిక రాజకీయ వ్యూహాలతో జాతీయ నాయకత్వం ముందుకుసాగాలి.

బడుగు బహుజన వర్గాలు రాజ్యాధికారదిశగా కదలాలి. పాలకులుగా నిలువాలి. వ్యక్తి సమాజాన్ని శాసించే శక్తిగాఎదగాలి గతాన్ని వదలద్దు గమ్యాన్ని మరువద్దు.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన
వేదిక
హైదరాబాద్



## సంఘమిత్ర సేవా సమితి వారి ఆధ్వర్యంలో బాలమేళా వార్షికోత్సవం





**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 (పల్లె వెలుగు ):**

ఉపేక్షిత బస్తీలలో నివసించే పిల్లలను, మంచి పౌరులుగా తీర్చిదిద్ది, భరతమాత సేవలో పాలు పంచుకోవాలన్నదే మా సంఘమిత్ర ప్రధాన లక్ష్యంగా అందులో భాగంగా ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు వైయస్సార్ కళ్యాణ మండపం ప్రథమనంది, నంద్యాల నందు మా అభ్యాసికల బాలమేళా వార్షికోత్సవం జరుగునని సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సకుటుంబంగా విచ్చేయవలసినదిగా మాకు సహాయ సహకారాలతో, అండదండలతో, ఆదరాభిమానాలతో అభిమానిస్తున్న దాతలకు, శ్రేయోభిలాషులకు ఇవే మా సంఘమిత్ర కార్యవర్గ సహృదయంగా ఆహ్వానిస్తున్నది.నంద్యాలలో సంఘమిత్ర సేవా సమితి నిరాశ్రీత బాలల ఆవాసము ఉచిత విద్యా గృహము చెంచుల కోసం డాక్టర్స్ మహిళా విభాగం సహాయ సహకారాలతో సంచార వైద్యశాల, పర్యావరణ సమాజ శ్రేయస్సు కోసం ప్లాస్టిక్ వాడడం నిరోధించడం లో భాగంగా, “పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత“ భాగంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయడం, ఉపేక్షిత బస్తీలలో అభ్యాసి గల పేరుతో విద్యా, వైద్యం, ఆరోగ్య అవగాహన, సంస్కృతి, సాంప్రదాయాల మీద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు, కే.మహేశ్వర రెడ్డి , ప్రధాన కార్యదర్శి కర్నాటి నాగ సుబ్బారెడ్డి సహ కార్యదర్శి కరణం సుందర రావు ,సంఘటన కార్యదర్శి శ్రీమతి సిరిగిరి జయశ్రీ , సభ్యులు డివి అశోక్ కుమార్ పి వెంకటేశ్వరమ్మ , వి వెంకట రమణయ్య,రామాంజనేయులు ,ప్రచార ప్రము ఖ చింతలపల్లి వాసు పాల్గొన్నారు.

## కలకత్తా నుండి నంద్యాల మీదుగా బెంగళూరుకు సరికొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు



**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 (పల్లె వెలుగు ):**

18063 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ రైలు కలకత్తా లోని శాంత్రాగచి స్టేషన్ నుండి ఏప్రిల్ 2వ తారీఖున గురువారం మధ్యాహ్నం 12.50 కి బయలుదేరి, నంద్యాలకు ఏప్రిల్ 3 శుక్రవారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు చేరుకుని,రాత్రి 12 గంటల 20 నిమిషాలకు బెంగళూరు లోని యలహంక స్టేషన్ కు చేరుకుంటుందని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ మేనేజర్ సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.18064 నెంబరు కల ఎక్స్ ప్రెస్ రైలు ఎలహంక స్టేషన్ నుండి శనివారం నాడు తెల్లవారుజామున గం.04.50 నిమిషాలకు బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు నంద్యాలకు చేరుకుని తిరిగి ఆదివారం సాయంత్రం 5 గంటలకు కలకత్తా చేరుకుంటుంది.ఈ రైలు కలకత్తా నుండి బయలుదేరి ఖరగ్ పూర్, భువనేశ్వర్, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మార్కాపురం, నంద్యాల, డోను, గుత్తి, అనంతపురం, ధర్మవరం స్టేషన్ల మీదుగా వారానికి ఒక రోజు తిరుగుతుంది.ఈ రైలు లో 3-ఏసీ కోచ్ లు 18 ఉంటాయి. ఇరువైపులా గార్డ్ కంపార్ట్మెంట్ లతో కలిపి మొత్తం 20 కోచులు ఉంటాయి. సాధారణ స్లీపర్, జనరల్ కోచులు ఉండవు.

## ఢిల్లీ క్యాపిటల్స్ ఎదురుదెబ్బ

**ప్రారంభ మ్యాచ్‌లకు స్టార్క్ దూరం**



సిడ్నీ: ఐపిఎల్ ప్రారంభానికి ముందే ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్, ఆస్ట్రేలియా క్రికెటర్ మిచెల్ స్టార్క్. ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నా డు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా స్టార్క్ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గత ఏడాదిగా మిచెల్ స్టార్క్‌పై తీవ్ర పనిభారం పడిందని, ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడాడని, బిగ్‌బాష్ లీగ్, టెస్ట్‌ల్లో అత్యధిక బంతులు విసిరిన బౌలర్ల జాబితాలో ముందున్నాడని సిఎ తాజాగా పేర్కొంది.

# తెలంగాణలో మరోసారి భారీ వర్షాల హెచ్చరిక రైతులకు మళ్లీ ముప్పు





**ఉపరితల ద్రోణి ప్రభావంతో మూడు రోజులు వర్షాలు**

**ఉరుములు, వడగండ్ల వానలకు అప్రమత్తం కావాలంటూ హెచ్చరిక ఇప్పటికే పంటలకు భారీ నష్టంతో రైతుల్లో ఆందోళన**

**హైదరాబాద్, మార్చి 20 మార్చి 20 (పల్లె వెలుగు ):**

తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలతో ఇప్పటికే నష్టపోయిన రైతులకు వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది. రాబోయే రెండు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో పాటు కొన్నిచోట్ల వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే మంగళ, బుధవారాల్లో కురిసిన అకాల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్‌లో 8.7 మిల్లీమీటర్లు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16.1 మిల్లీమీటర్లు, మంచిర్యాల జిల్లాలో 9.6 మిల్లీమీటర్లు, నిర్మల్ జిల్లాలో స్వల్ప వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల కారణంగా పత్తి, పుచ్చకాయ, మామిడి, జొన్న, బొప్పాయి, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు ఆరబెట్టిన పెసర, పసుపు పంటలు కూడా తడిసిపోవడంతో నష్టం మరింత పెరిగింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అకాల వర్షాలు మరింత నష్టం కలిగించాయి. వీణవంక మండలంలో 260 ఎకరాల్లో మక్క పంట నేలకొరిగింది. శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో పిడుగు పడి కొబ్బరి చెట్టు దగ్ధమైంది. కరీంనగర్ రూరల్ మండలంలో 20 ఎకరాల్లో మక్క పంట దెబ్బతింది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలో సుమారు 500 ఎకరాల్లో మక్క పంట నేలకొరిగినట్లు సమాచారం. ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కూడా పంటలకు నష్టం వాటిల్లింది. కొందుర్గు మండలంలో మక్కజొన్న పంట దెబ్బతింది. ఖమ్మం జిల్లాలోని మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, చింతకాని మండలాల్లో చేతికొచ్చిన మక్క నేలవాలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో రైతులు ఆరబెట్టిన మక్కజొన్న, మిర్చి తడిసిపోయింది. ఈ పరిస్థితులపై వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు కొనసాగితే పంటలకు మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ సమాచారాన్ని నిరంతరం పరిశీలించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా పరిస్థితిని సమీక్షిస్తూ, రైతులకు అవసరమైన సహాయం అందించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం -గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి








**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలను తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి క్రీడాకారుడు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి మెలగాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ పోటీలను ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, తెలుగు యువ నాయకులు సహాయ సహకారాలతో కబడ్డీ పోటీలను నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు. క్రీడా పోటీలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీలను సమయస్ఫూర్తితో ప్రశాంతంగా నిర్వహిస్తేనే గ్రామానికి మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు వీరారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ జీవరత్నం, మరియు గ్రామ నాయకులు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కీలుబొమ్మలుగా మారిన పాలక ప్రతిపక్ష నాయకులు





**తాతా-మనముడి చేతిలో కీలు బొమ్మలుగా మారిన ఆదోని పాలక ప్రతిపక్ష నాయకులు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా కోరుతూ జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 125వ రోజు రిలే నిరాహార దీక్షకు మేము సైతం అంటూ సిపిఐ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు, ఎస్ సత్తార్, అంజి, వెంకటేష్, షేక్షావలి, వీరేష్, శంకర్, దీక్షలో కూర్చోవడం జరిగింది ఆదోని జిల్లా సాధన కమిటీ జేఏసీ నాయకులు టి వీరేష్, వై పి నాగరాజ్, పగడాల కోదండ దీక్షను ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ గత 125 రోజులుగా ఆదోని జిల్లా దీక్షలు కొనసాగుతుంటే పాలక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇంతవరకు ఖచ్చితమైన హామీ ఇప్పించకపోవడం చాలా హేయమైన చర్యగా భావిస్తున్నాం పాలక ప్రతిపక్ష పార్టీ నాయకులకు భవిష్యత్తులో గ్రామ వార్డులో మీకు ఉనికి లేకుండా చేస్తాం ఎందుకంటే 150 సంవత్సరాల చరిత్ర గల ఆదోని ప్రజలను మభ్యపెట్టి మీరు ఓట్లు వేయించుకొని కోట్లు గడించుకున్నారే తప్ప ఆదోని ప్రజల గురించి ఏనాడు మీరు ఆలోచించలేదు ఒకవేళ ప్రజల గురించి మీరు ఆలోచించే వారైతే ఆదోని జిల్లా చేసి ప్రజల రుణం తీర్చుకోవాలని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో, జేఏసీ నాయకులు, పిఎస్ వీరేష్, గుమ్మల బాలస్వామి, మదాస్ జగన్, గోవిందు, నరేష్, ఉసేనప్ప, సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ -లోకమంతటా ఈద్ ముబారక్ సందడి

**నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల ముగింపుగా పవిత్ర ఈద్ వేడుకలు త్యాగానికి మరియు దానధర్మాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ విశ్వవ్యాప్తంగా వెల్లివిరుస్తున్న సోదరభావం మరియు ఆత్మీయ ఆలింగనాలు**

**పల్లె వెలుగు దినపత్రిక**

ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పండుగ రంజాన్ దేశవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. నెల రోజుల పాటు సాగిన కఠిన ఉపవాస దీక్షలు ముగియడంతో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపుతున్నాయి. తెల్లవారుజాము నుండే మసీదులు మరియు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. క్రమశిక్షణ, దైవచింతన మరియు పరోపకారం అనే ఉన్నతమైన విలువలను చాటిచెప్పే ఈ పండుగ మానవజాతికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది. రంజాన్ పండుగ కేవలం వేడుక మాత్రమే కాదు, అది మనిషి తనలోని అహంకారాన్ని వీడి దైవానికి దగ్గరయ్యే ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రయాణం. ముస్లింల క్యాలెండర్ ప్రకారం తొమ్మిదవ నెల అయిన రంజాన్ మాసంలో పవిత్ర ఖురాన్ అవతరించినట్లు భావిస్తారు. అందుకే ఈ నెల అంతా ముస్లిం సోదరులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మంచినీరు కూడా ముట్టుకోకుండా కఠినమైన రోజా దీక్షలు పాటిస్తారు. ఈ దీక్షల ద్వారా ఆకలి విలువను తెలుసుకోవడమే కాకుండా, ఇంద్రియ నిగ్రహాన్ని సాధించడం ఈ పండుగ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. నెల రోజుల పాటు సాగిన ఈ ఆరాధనల అనంతరం వచ్చే పండుగ రోజున కొత్త బట్టలు ధరించి దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఈ పండుగ సంప్రదాయాలు మరియు ఆచారాలు ముస్లిం సంస్కృతిలో అత్యంత కీలకమైనవి మరియు పవిత్రమైనవిగా పరిగణించబడతాయి. రంజాన్ పండుగలో అత్యంత ముఖ్యమైన అంశం 'జకాత్' మరియు 'ఫిత్రా' అనే దానధర్మాలు. తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు మరియు అవసరంలో ఉన్నవారికి పంపిణీ చేయడం ప్రతి ముస్లిం ధర్మంగా భావిస్తారు. పండుగ రోజున ఎవరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో పేదలకు ధాన్యం మరియు డబ్బును విరివిగా దానం చేస్తారు. ఈ దానగుణం వల్ల సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోయి అందరిలోనూ ఆనందం వెల్లివిరుస్తుంది. పరోపకారం చేయడం వల్ల దైవకృప లభిస్తుందని ముస్లింల నమ్మకం. ఈ దానధర్మాల వల్ల రంజాన్ పండుగకు ఒక సామాజికమైన మరియు మానవీయమైన కోణం లభిస్తుంది. ఇది మనందరిలో సేవాభావాన్ని పెంపొందిస్తుంది. ఈద్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అని శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈ ఆలింగనం ద్వేషాలను మరిచిపోయి సోదరభావాన్ని పెంపొందించుకోవడానికి ప్రతీకగా నిలుస్తుంది. కులమతాలకు అతీతంగా స్నేహితులను మరియు పొరుగువారిని ఆహ్వానించి విందులు ఇవ్వడం మన భారతీయ సంప్రదాయంలో ఒక భాగమైంది. గంగా జమున తహజీబ్ అని పిలిచే మన సంస్కృతిలో రంజాన్ పండుగ మత సామరస్యానికి ఒక గొప్ప నిదర్శనం. హిందూ ముస్లింలు కలిసి ఈ వేడుకలను జరుపుకోవడం వల్ల సమాజంలో శాంతి మరియు ఐకమత్యం పెరుగుతాయి. పండుగలు మనల్ని కలిపే వారధులుగా పనిచేస్తాయని ఈ రోజు మరోసారి నిరూపితమవుతోంది. రంజాన్ విందులో ముఖ్యంగా 'షీర్ ఖుర్మా' అనే తీపి పదార్థం ప్రతి ఇంటా ప్రత్యేకంగా తయారు చేస్తారు. సేమ్యా, పాలు మరియు డ్రై ఫ్రూట్స్‌తో చేసే ఈ వంటకం పండుగకు మరింత మాధుర్యాన్ని ఇస్తుంది. అలాగే హైదరాబాదీ హలీమ్ మరియు బిర్యానీ వంటి వంటకాలకు రంజాన్ మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంది. రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలపరుస్తాయి. ఈ విందులలో పాల్గొనడం వల్ల ఒకరి సంస్కృతి మరియు సంప్రదాయాలను మరొకరు అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది. పండుగ వంటకాలు కేవలం రుచికే కాకుండా, అవి ఆత్మీయతకు మరియు అతిథి మర్యాదలకు చిహ్నాలుగా నిలుస్తాయి. ప్రార్థనల సమయంలో ముస్లిం సోదరులు ప్రపంచ శాంతి కోసం మరియు మానవాళి క్షేమం కోసం ప్రత్యేక దువా చేస్తారు. కరువు కాటకాలు లేని సుభిక్షమైన లోకం కావాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ అల్లాను



వేడుకుంటారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని, చెడు మార్గాల నుండి దూరంగా ఉండాలని ఈ పండుగ బోధిస్తుంది. నిజాయితీగా సంపాదించడం మరియు ఇతరులకు హాని చేయకుండా జీవించడం ఇస్లాం బోధనల్లో ముఖ్యం. ఈ సూత్రాలను పాటించడం వల్ల మనిషి జీవితంలో ప్రశాంతత లభిస్తుంది. పండుగ రోజున తీసుకునే ఈ పవిత్రమైన నిర్ణయాలు మనిషిని ఒక ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దడానికి ఎంతగానో దోహదపడతాయి. నగరాల నుండి గ్రామల వరకు రంజాన్ పండుగ సందడి నెలకొంది. బజారులన్నీ కొత్త బట్టలు, అలంకరణ వస్తువులతో కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా పాతబస్తీ వంటి ప్రాంతాల్లో రాత్రిపూట కూడా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. చిన్నపిల్లలు కొత్త దుస్తులు ధరించి పెద్దల నుండి 'ఈదీ' అని పిలిచే బహుమతులు పొందుతూ ఎంతో ఆనందంగా గడుపుతారు. కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరి పండుగను జరుపుకోవడం వల్ల కుటుంబ బంధాలు మరింత దృఢపడతాయి. రంజాన్ మాసం అంతా ప్రార్థనలతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణం, పండుగ రోజున పండుగ ఉత్సాహంగా మారుతుంది. ఇది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మరపురాని అనుభూతిని మిగుల్చుతుంది. ప్రభుత్వాలు కూడా రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. తాగునీరు, పారిశుధ్యం మరియు భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రులు మరియు ప్రజా ప్రతినిధులు సందేశాలు ఇచ్చారు. మత సామరస్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచింది. ప్రభుత్వ సహకారంతో ఈ వేడుకలు ఎంతో క్రమబద్ధంగా జరుగుతున్నాయి. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న వైవిధ్యతకు మరియు సహనానికి ఒక చక్కని ఉదాహరణ. సాంకేతికత పెరిగిన నేటి కాలంలో సోషల్ మీడియా ద్వారా కూడా శుభాకాంక్షల ప్రవాహం కొనసాగుతోంది. దూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులకు మరియు బంధువులకు వీడియో కాల్స్ మరియు మెసేజ్ల ద్వారా ఈద్ ముబారక్ తెలుపుతున్నారు. ప్రపంచం ఎక్కడ ఉన్నా మనసుల మధ్య దూరం లేదని ఈ డిజిటల్ యుగం నిరూపిస్తోంది. అయినప్పటికీ, అందరూ కలిసి ఒకే చోట ప్రార్థనలు చేయడం మరియు కలిసి భోజనం చేయడంలో ఉన్న ఆనందం సాటిలేనిది. సాంప్రదాయ పద్ధతుల్లో పండుగ జరుపుకోవడం వల్ల మన సంస్కృతి సజీవంగా ఉంటుంది. ఆధునికతను ఆహ్వానిస్తూనే మన మూలాలను గౌరవించడం రంజాన్ పండుగలో కనిపిస్తుంది. ఇది మన వారసత్వ సంపదను కాపాడుకోవడంలో తోడ్పడుతుంది. ముగింపుగా చూస్తే, రంజాన్ పండుగ త్యాగం, సహనం మరియు ప్రేమకు చిహ్నం. నెల రోజుల సాధనతో సాధించిన ఆధ్యాత్మిక శక్తి మనలో నిరంతరం ఉండాలని కోరుకుందాం. మనుషులందరూ సోదరభావంతో మెలగాలని, ప్రపంచంలో యుద్ధాలు తగ్గి శాంతి నెలకొనాలని ఈ పవిత్ర దినాన ఆశిద్దాం. పండుగ తెచ్చిన ఈ వెలుగు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలి. పేదరికం లేని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించుకోవడమే మనం అల్లాకు ఇచ్చే నిజమైన కానుక. అందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పండుగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం. లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థిద్దాం. ప్రార్థనల సమయంలో ముస్లిం సోదరులు ప్రపంచ శాంతి కోసం మరియు మానవాళి క్షేమం కోసం ప్రత్యేక దువా చేస్తారు. కరువు కాటకాలు లేని సుభిక్షమైన లోకం కావాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ అల్లాను వేడుకుంటారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని, చెడు మార్గాల నుండి దూరంగా ఉండాలని ఈ పండుగ బోధిస్తుంది.

నిజాయితీగా సంపాదించడం మరియు ఇతరులకు హాని చేయకుండా జీవించడం ఇస్లాం బోధనల్లో ముఖ్యం. ఈ సూత్రాలను పాటించడం వల్ల మనిషి జీవితంలో ప్రశాంతత లభిస్తుంది. పండుగ రోజున తీసుకునే ఈ పవిత్రమైన నిర్ణయాలు మనిషిని ఒక ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దడానికి ఎంతగానో దోహదపడతాయి. నగరాల నుండి గ్రామల వరకు రంజాన్ పండుగ సందడి నెలకొంది. బజారులన్నీ కొత్త బట్టలు, అలంకరణ వస్తువులతో కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా పాతబస్తీ వంటి ప్రాంతాల్లో రాత్రిపూట కూడా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. చిన్నపిల్లలు కొత్త దుస్తులు ధరించి పెద్దల నుండి 'ఈదీ' అని పిలిచే బహుమతులు పొందుతూ ఎంతో ఆనందంగా గడుపుతారు. కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరి పండుగను జరుపుకోవడం వల్ల కుటుంబ బంధాలు మరింత దృఢపడతాయి. రంజాన్ మాసం అంతా ప్రార్థనలతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణం, పండుగ రోజున పండుగ ఉత్సాహంగా మారుతుంది. ఇది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మరపురాని అనుభూతిని మిగుల్చుతుంది. ప్రభుత్వాలు కూడా రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. తాగునీరు, పారిశుధ్యం మరియు భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రులు మరియు ప్రజా ప్రతినిధులు సందేశాలు ఇచ్చారు. మత సామరస్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచింది. ప్రభుత్వ సహకారంతో ఈ వేడుకలు ఎంతో క్రమబద్ధంగా జరుగుతున్నాయి. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న వైవిధ్యతకు మరియు సహనానికి ఒక చక్కని ఉదాహరణ. సాంకేతికత పెరిగిన నేటి కాలంలో సోషల్ మీడియా ద్వారా కూడా శుభాకాంక్షల ప్రవాహం కొనసాగుతోంది. దూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులకు మరియు బంధువులకు వీడియో కాల్స్ మరియు మెసేజ్ల ద్వారా ఈద్ ముబారక్ తెలుపుతున్నారు. ప్రపంచం ఎక్కడ ఉన్నా మనసుల మధ్య దూరం లేదని ఈ డిజిటల్ యుగం నిరూపిస్తోంది. అయినప్పటికీ, అందరూ కలిసి ఒకే చోట ప్రార్థనలు చేయడం మరియు కలిసి భోజనం చేయడంలో ఉన్న ఆనందం సాటిలేనిది. సాంప్రదాయ పద్ధతుల్లో పండుగ జరుపుకోవడం వల్ల మన సంస్కృతి సజీవంగా ఉంటుంది. ఆధునికతను ఆహ్వానిస్తూనే మన మూలాలను గౌరవించడం రంజాన్ పండుగలో కనిపిస్తుంది. ఇది మన వారసత్వ సంపదను కాపాడుకోవడంలో తోడ్పడుతుంది. ముగింపుగా చూస్తే, రంజాన్ పండుగ త్యాగం, సహనం మరియు ప్రేమకు చిహ్నం. నెల రోజుల సాధనతో సాధించిన ఆధ్యాత్మిక శక్తి మనలో నిరంతరం ఉండాలని కోరుకుందాం. మనుషులందరూ సోదరభావంతో మెలగాలని, ప్రపంచంలో యుద్ధాలు తగ్గి శాంతి నెలకొనాలని ఈ పవిత్ర దినాన ఆశిద్దాం. పండుగ తెచ్చిన ఈ వెలుగు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలి. పేదరికం లేని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించుకోవడమే మనం అల్లాకు ఇచ్చే నిజమైన కానుక. అందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పండుగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం. లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థిద్దాం. ఆధునికతను ఆహ్వానిస్తూనే మన మూలాలను గౌరవించడం రంజాన్ పండుగలో కనిపిస్తుంది. ఇది మన వారసత్వ సంపదను కాపాడుకోవడంలో తోడ్పడుతుంది. ముగింపుగా చూస్తే, రంజాన్ పండుగ త్యాగం, సహనం మరియు ప్రేమకు చిహ్నం. నెల రోజుల సాధనతో సాధించిన ఆధ్యాత్మిక శక్తి మనలో నిరంతరం ఉండాలని కోరుకుందాం. మనుషులందరూ సోదరభావంతో మెలగాలని, ప్రపంచంలో యుద్ధాలు తగ్గి శాంతి నెలకొనాలని ఈ పవిత్ర దినాన ఆశిద్దాం. పండుగ తెచ్చిన ఈ వెలుగు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలి. పేదరికం లేని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించుకోవడమే మనం అల్లాకు ఇచ్చే నిజమైన కానుక. అందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పండుగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం. లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థిద్దాం. రంజాన్ విందులో ముఖ్యంగా 'షీర్ ఖుర్మా' అనే తీపి పదార్థం ప్రతి ఇంటా ప్రత్యేకంగా తయారు చేస్తారు.

# జిందాల్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఉచితం మంచినీరు




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం లో వెలసిన మూలా పెద్దమ్మ తిరుణాల మహోత్సవ సందర్భంగా వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్య సహకారంతో ఉచిత మినరల్ వాటరు ఉచితంగా అందించబడుతుంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి త్రాగునీటి వసతి అసౌకర్యాలకు గురికాకుండా చల్లని త్రాగునీరు కల్పించడం జరిగింది. ఈ సహకారం మొత్తం జాతర ముగిసే వరకు జిందాల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందిఅనీ వార్తలు ఈ కార్యక్రమం మొత్తం జిందాల్ యాజమాన్యం సహకారంతో నడవబడుతుంది..

# బి నాగిరెడ్డి పల్లెలో ఉగాది పండుగ సందర్భంగా క్రీడా పోటీలు





**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల పరిధిలోని బి నాగిరెడ్డి పల్లి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా పలు క్రీడా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పలు క్రీడల్లో భాగంగా బైకు స్లో పందెం లో దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.మొదటి విజేతగా మజ్జిగ సురేష్ ద్వితీయ విజేతగా చరన్ గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు రెండో బహుమతిగా 500 రూపాయలు అందజేయడం జరిగినది మరియు కళ్లకు గంతలు కట్టి కుండ పగలకొట్టే క్రీడలో విజేతగా లింగా పురం నరసింహ (చిన్న పారిపోయాడు) గెలుపొందారని క్రీడ నిర్వాహకులు బండి వెంకటకృష్ణ నరేష్ బైరెడ్డి లు తెలిపారు.

# పవిత్ర రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై



**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 20**

రంజాన్ పండుగను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో సోదరా బావముతో జరుపుకోవాలని ఎస్సై వేణుగోపాల్ రాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగను సి.బెళగల్ మండల ప్రజలందరూ శాంతియుతంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో కలిసి ఉన్నప్పుడే శాంతి సౌభ్రాతృత్వం వెల్లి విరుస్తుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా రంజాన్ పర్వదినం సందర్భంగా సి.బెలగల్ పోలీస్ స్టేషన్ తరపున ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ప్రార్థనల సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.రూమర్లు, అసత్య ప్రచారాలను నమ్మకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలి.ప్రజలందరూ సహకరించి రంజాన్ పండుగను ప్రశాంతవాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# నంద్యాల జిల్లా ప్రజలకు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు .**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ముస్లిం సోదరుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో నంద్యాల జిల్లా 38 వార్డు ప్రజలకు సకల శుభాలు కలగాలని తాటికొండ బుగ్గ రాముడు పేర్కొన్నారు.

# నంద్యాల మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతలు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా నంద్యాల మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్.ఈ గురప్ప యాదవ్, డీఈ పవన్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి తదితర సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నగర అభివృద్ధి దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలను మెరుగుపరుస్తామని కలెక్టర్ తెలిపారు.

# ప్యాపిలి మండలంలో విషాదం: ఈతకు వెళ్లి వ్యక్తి గల్లంతు

**పల్లె వెలుగు - ప్యాపిలి**



ప్యాపిలి మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వెంకటకృష్ణ అనే వ్యక్తి స్థానిక చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. వెంకటకృష్ణ సరదాగా ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. అయితే ఎంతసేపటికీ ఆయన బయటకు రాకపోవడంతో ఒడ్డున ఉన్న వారు ఆందోళన చెంది వెంటనే కుటుంబ సభ్యులకు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు మరియు రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. తహసీల్దార్ స్వయంగా ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలను పర్యవేక్షించారు. గంటల తరబడి గాలించినప్పటికీ వెంకటకృష్ణ జాడ లభ్యం కాలేదు. సాయంత్రం కావడంతో వెలుతురు లేక గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. చీకటి పడటంతో గాలింపును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రేపు శనివారం ఉదయాన్నే గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు. వెంకటకృష్ణ గల్లంతు కావడంతో ఊటకొండ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఉగాది కానుకగా నూతన జాబ్ క్యాలెండర్






**యువతకు ఉగాది కానుక: 10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో కూటమి ప్రభుత్వ 'జాబ్ క్యాలెండర్' ఆదోనిలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**

**బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'జాబ్ క్యాలెండర్' ఒక చారిత్రాత్మక నిర్ణయమని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ కొనియాడారు. శుక్రవారం ఆదోనిలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ "యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ మేరకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది కానుకగా 10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో కూడిన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు పడిన ఆవేదనను గమనించి, పారదర్శకమైన నియామక ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది," అని తెలిపారు. మే 15, 2026: ఉన్నత విద్యాశాఖలో 1500 పోస్టుల భర్తీ ఆగస్టు 15, 2026: గ్రూప్-1 (91), హోమ్ శాఖ (2778), ఇతర శాఖలు (928) కలిపి మొత్తం 3797 పోస్టులు.సెప్టెంబర్ 15, 2026: గ్రూప్-2 (750), ఇంజనీరింగ్ (503), ఇతర శాఖలు (506) కలిపి మొత్తం 1759 పోస్టులు.అక్టోబర్ 15, 2026: పాఠశాల మరియు ఇంటర్ విద్యలో 3004 పోస్టుల భర్తీ.గత 20 నెలల ప్రగతిని వివరిస్తూ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగ అవకాశాలను కల్పించిందని నేతలు గుర్తు చేశారు. గత పాలనలో పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి ఎల్ ఎస్ ఎఫ్) ప్రకారం గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగ శాతం అధికంగా ఉండేదని, నేడు ఆ పరిస్థితి మారి యువతకు భరోసా లభిస్తోందని వారు పేర్కొన్నారు. సుమారు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగాల సృష్టికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఇతర టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జులకల్ శ్రీరామలింగేశ్వరుడు స్వామి బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు





**గూడూరు పల్లెవెలుగు మార్చి 20**

గూడూరు మండలం జులకల్ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా శ్రీ రామలింగేశ్వరుడు స్వామి ప్రభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరాభ సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రదర్శించారు.గ్రామంలోని ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అలంకరించిన శ్రీ రామలింగేశ్వరుడు స్వామి ప్రభను గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించారు. రంగురంగుల పూలతో, సంప్రదాయ అలంకరణలతో ప్రభను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ సందడిని మరింత పెంచారు.వాద్యగోషాలతో, భక్తిగీతాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.స్థానిక పెద్దలు మాట్లాడుతూ ఉగాది పండుగ గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ముఖ్యమైన పండుగ అని తెలిపారు. ఈ వేడుకలు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. భద్రతా చర్యల మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత






**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 20**

శుక్రవారం సి బెళగల్ మండల పరిధిలోని తుంగభద్ర నది పరిసర ప్రాంతాలలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, సి. బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక దాడులు నిర్వహించారు. గుండ్రేవుల గ్రామం సమీపంలో చేపట్టిన తనిఖీలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.సీజ్ చేసిన వాహనాల వివరాలు:ట్రాక్టర్ డ్రైవర్: డి. కిరణ్ కుమార్, సం/ఓ పెద్దతిమ్మన్న యజమాని: చన్నప్ప, సం/ఓ యేసన్న, సంగాల గ్రామం, గద్వాల్ మండలం, తెలంగాణఇంజిన్ నం: 1368 ట్రాలీ నం: 0808డ్రైవర్: పరారీలో ఉన్నాడుఅక్రమంగా ఇసుక రవాణా చేయడం నేరంగా పరిగణించబడుతుంది. ఈ సంఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. పరారీలో ఉన్న డ్రైవర్‌ను గుర్తించి అరెస్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. సి. బెలగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి

**బడ్జెట్ ను తీవ్రంగా వ్యతిరేకించిన డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్.**

**కేసముద్రం, మార్చి 20**

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులే కేటాంచడాన్ని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ డొంక తిరుగుడు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక నామమాత్రపు నిధులు రూ.26 వేల 674కోట్లు, బడ్జెట్ లో కేవలం 8.22 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ చేతులు



దులుపుకుందని విమర్శించారు. గత పాలకుల వలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నమే చేస్తుందని, ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు ఎనమిది వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలు ప్రభుత్వాలు విడుదల చెయ్యకుండా విద్యార్థులపై చదువులకు ఆటంకం కలిగిస్తూ ప్రస్తుత బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులే కేటాయించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై కపట ప్రేమను చూపిస్తుందనీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పునాధుల కోసం బడ్జెట్ ను సవరించి వెంటనే విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యారంగ పటిష్టత కోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# భారత రైతాంగ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు

**పల్లెవెలుగు మార్చి 20**

వ్యవసాయ సంక్షోభ నివారణకు, రైతు ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు ఆదాయ-సామాజిక భద్రత చేకూర్చేందుకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి (సి2 ప్లస్ 50 శాతం) చట్టబద్ధ ఎం.ఎస్.పి ధరలు ప్రకటించాలని 2006 లోనే నివేదిక నిచ్చినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. రైతాంగ సమస్యల పరిష్కారం చేస్తానని 2021 డిసెంబర్ 9వ తేదీన ఇచ్చిన లిఖితపూర్వక హామీని తుంగలో తొక్కడమేకాక, కనీస మద్దతు ధరల విధానానికి మంగళం పాడుతూ "జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం" (ఎన్.పి.ఎఫ్.ఎ.ఎమ్)ను ప్రకటించి, "పంట ధర ఇన్సూరెన్స్" ముసుగులో ఎం.ఎస్.పి ని ఎత్తివేసే ద్రోహానికి ఎన్డిఎ కేంద్ర ప్రభుత్వం పూనుకొంది. 2000 నుండి 2013 మధ్య కాలంలో ఎం.ఎస్.పి ధరలు తక్కువగా నిర్ణయించబడటం వలన 23 పంటల పైన భారత రైతాంగానికి రూ.45 లక్షల కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని ఒ.ఇ.సి.డి-ఐ.సి.ఆర్.ఐ.ఇ.ఆర్ సంస్థలు పేర్కొన్నాయి. సగటున ఏటా రైతాంగానికి రూ.3 లక్షల కోట్లు నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకు క్వింటాలు వరి ధాన్యానికి రూ.766, మొక్కజొన్నకు రూ.704, జొన్నకు రూ.1,110, కందికి రూ.2,874, మినుముకు రూ.2646, పెసరకు రూ.2,446, పత్తికి రూ.2365 చొప్పున నష్టపోతున్నారు. అందుకే చట్టబద్ధ ఎం.ఎస్.పి ధరలను ప్రకటించాలని పట్టుబడుతున్నాం.ప్రైవేట్ వారికోసమే విద్యుత్ సవరణ చట్టం వ్యవసాయానికి ఉచిత/తక్కువ టారిఫ్‌తో విద్యుత్, బలహీన వర్గాల పేదలకు రాయితీ విద్యుత్‌లను తొలగించి, మొత్తం ఖర్చులన్నిటితో లెక్కించిన టారిఫ్‌ను, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి, నెలలో ముందుగానే సెల్‌ఫోన్ల తరహాలో బిల్లులు వసూలు చేయాలనే దుష్ట విధానాన్ని ఎన్.డి.ఎ. ప్రభుత్వం తెచ్చింది. అంతేకాక పలు దశాబ్దాల కాలంలో ప్రజల నుండి పన్నుల ధనం, బ్యాంకుల నుండి/పి.ఎఫ్.సి నుండి రుణాలతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, విద్యుదుత్పత్తి సంస్థలు, డిస్కమ్‌లతో సహా కారుచౌకగా (బుక్ వాల్యూకు) ప్రైవేట్ వారికి కట్టబెట్టే ఈ దుష్ట చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం. విత్తన చట్టం రైతాంగ వ్యతిరేకం విత్తన చట్టం 1966 లోని లోపాలను సరిచేయడానికి బదులు, విదేశీ విత్తన కంపెనీల ప్రయోజనాలను మెరుగు పరిచేందుకు తీసుకువచ్చిన ఈ చట్టంలో నాణ్యత లేని నకిలీ విత్తనాల వల్ల రైతులకు చేకూరిన నష్టానికి పరిహారం గురించి లేకపోవడం అత్యంత ఆశ్చర్యకరం. బహుళజాతి, విదేశీ విత్తన కంపెనీల తెరచాటు సూచనలతో రూపొందించబడిన ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి చట్టాన్ని అమలు చేయాలి గ్రామీణ నిరుపేదలకు ఉపాధిని, ఆదాయాన్ని సమకూరుస్తూ, ఆహార భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో గాంధీజీ పేరు తొలగించడమేకాక, రాజ్యాంగం లోని ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులను హరిస్తూ, రాష్ట్రాలను సంప్రదించకుండానే 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం ద్వారా దేశంలోని కోట్లాదిమంది నిరుపేదలకు ఎన్.డి.ఎ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నది. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి చట్టాన్ని




అటకెక్కించడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశంగా కనబడుతోంది. అందువలననే వి.బి.గ్రామ్‌జీ పథకాన్ని ఉపసంహరించిడమరికొన్ని మార్పులతో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పంట భూములను లాక్కోవడం ఆపాలి. షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాలు, ఇతర అణగారిన, వెనుకబడిన వర్గాల, పేదల ప్రయోజనాలను పరిరక్షించేందుకు భారత రాజ్యాంగం పేర్కొన్న సూత్రాలను భారత సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులను దృష్టిలో వుంచుకొని, వాటికి భంగం కలుగని రీతిలో భూములను కేటాయించడం అవసరం. కేవలం పారిశ్రామికవేత్తలు కోరిన చోట, కోరినంత విస్తీర్ణాన్ని ఇవ్వాలనుకోవడం తగదు. ప్రజా ప్రయోజనం కోసం మాత్రమే ప్రభుత్వం భూమిని సేకరించాలని, రైతుల పంట పొలాలను, ముఖ్యంగా బలహీన వర్గాలకు ఎసైన్ చేసిన భూములను తీసుకోరాదని డిమాండ్ చేస్తున్నాం. నూతన జాతీయ సమగ్ర కౌలు చట్టం అవసరం. కౌలు రైతులు అత్యధికంగా భూమి లేని, సన్నకారు, చిన్న రైతులు, బలహీన వర్గాలకు చెందినవారు. కౌలు రైతులకు బ్యాంకులు రుణాలను అందించడం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు నీతి ఆయోగ్ సంస్థ "మోడల్ ల్యాండ్ లీజ్ చట్టాన్ని" అమలు చేయాలని రాష్ట్రాలకు పంపించింది. అయితే ఈ చట్టం ప్రకారం రైతు తన భూమిని ఫలానా వ్యక్తికి కౌలుకిచ్చినట్లుగా సంతకం చేయాల్సి వుంటుంది. వెనుకటి కాలంలో వున్న కౌలు చట్టాలు రద్దయ్యాయన్న సమాచారం తెలియకపోవడం, తన భూయాజమాన్య హక్కుకు భంగం కలుగుతుందేమోనన్న అనుమానంతో రైతులలో అత్యధికులు సంతకం చేయడానికి ముందుకు రావడం లేదు. ఫలితంగా కౌలు రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద, ధనిక రైతుల వద్ద హెచ్చు వడ్డీలకు రుణాలు తీసుకోవలసిన పరిస్థితులున్నాయి. రూ.2 లక్షల వరకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండానే రైతులకు రుణాలివ్వాలని రిజర్వు బ్యాంకు ఆదేశాలున్నప్పటికీ, బ్యాంకులు పాటించకపోవడం క్షమార్హం కాదు. బ్యాంకుల ఆలోచనా సరళిలో మార్పు అవసరం. లక్షలాదిమంది రైతులు, కౌలు రైతులు, చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారు తదితరులకు రుణాలు ఇస్తే అదనపు సిబ్బంది, సర్వీసులో అదనపు వ్యయం, రికవరీకి అదనపు వ్యయం అవుతాయి. కొద్దిమంది బడా బాబులకు, భారీ పరిశ్రమలకు రుణాలు ఇస్తే టార్గెట్లు పూర్తవుతాయనే ఉద్దేశ్యంతో బ్యాంకులుండటం శోచనీయం. కౌలు రైతులందరికీ భూయజమాని సంతకం వున్నా లేకున్నా గ్రామ వ్యవసాయోద్యోగి సమాచారం మేరకు రుణం అందించాలి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం). కావున నూతన జాతీయ సమగ్ర కౌలు చట్టాన్ని తీసుకురావలసిన అవసరం వుంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రమాదకరం. తుది రూపం తీసుకోబోతున్న ఇండో అమెరికన్ ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందం భారత రైతాంగానికి తీవ్రమైన నష్టాన్ని కలుగజేసే ప్రమాదం వుంది. ఇప్పటి వరకు భారత్‌కు అమెరికా నుండి దిగుమతుల కన్నా ఎగుమతులే కొంత మేరకు అధికంగా వుంటున్నాయి. ఇప్పుడు ఏటా రూ.9 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక, వ్యవసాయ, సాంకేతిక, ఆహార ఉత్పత్తులను విధిగా దిగుమతి చేసుకునేందుకు అంగీకరి స్తోంది. ఇందుకు మన దేశంలో మొక్కజొన్న, పత్తి, వేరుశనగ మొదలైన పంటల రైతులకు, కోట్లాది మందికి ఉపాధిని, ఆదాయాన్ని సమకూర్చుతున్న డెయిరీ రంగానికి నష్టం వాటిల్లబోతోంది. దొడ్డిదారిన జన్యు మార్పిడి వంగడాలు కూడా మన దేశంలోకి ప్రవేశించి మన సేంద్రీయ ఉత్పత్తులకు భంగం వాటిల్లే అవకాశముంది. అందువల్ల ఈ ఒప్పందంపై భారత ప్రభుత్వం సంతకం చేయరాదని డిమాండ్ చేస్తున్నాం. అమెరికా యుద్ధోన్మాదంతో ప్రపంచానికి ముప్పు. లోగడ కొన్ని దేశాల మధ్య వైషమ్యాన్ని పెంచి, యుద్ధాలు జరగడం వల్ల అమెరికా లోని ఆయుధ కంపెనీలకు లాభాలు చేకూర్చే దుర్విధానం వుండేది. ఇటీవల ట్రంప్ వెనిజులాలో చమురు సంపదపై కన్నేసి, ఆ దేశాధ్యక్షుడిని, భార్యను కిడ్నాప్ చేసిన ఘటన ప్రపంచ దేశాలను భయాందోళనలకు గురిచేసింది. అంతటితో ఆపక ఇరాన్ పైన ఇజ్రాయిల్‌ను కూడా ఎగదోసి యుద్ధ క్రీడను ప్రారంభించింది. దాంతో భారత్‌తో సహా అనేక దేశాలలో ఆర్థిక వ్యవస్థలు గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్.పి.జి గ్యాస్ కొరతల భయాలతోపాటు, మన దేశం నుండి కోడిగుడ్లు, మామిడి గుజ్జుతో పాటు పలు వ్యవసాయ ఆహార ఉత్పత్తుల ఎగుమతులు నిలిచిపోయి రైతులకు, ఎగుమతిదారులకు కంటి మీద కునుకు లేని పరిస్థితి ఏర్పడింది. కావున వెంటనే యుద్ధాన్ని విరమించాలని అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్‌లను అభ్యర్థించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేంద్రం నిధులు. కోట్లాది మంది ప్రజలకు పని కల్పిస్తూ, ఆహార భద్రత చేకూరుస్తూ, ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని సమకూరుస్తున్న వ్యవసాయ రంగ పురోభివృద్ధికి, రైతులు వ్యవసాయ కార్మికుల ఆదాయాల పెంపునకు దోహదపడే ఇరిగేషన్ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం క్షమార్హం కాదు. మన రాష్ట్రంలో పలు ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రధాన కాలువల పనులు ముందుకు సాగినా, రిజర్వాయర్లలో నీరు ఉన్నా డిస్ట్రిబ్యూటరీ, పంటకాలువల పనులు నత్తనడకగా సాగుతున్నాయి. దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడం లేదు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చట్టం 2005 లోని 11, 12, 19 సెక్షన్లను సవరణ చట్టం 2005లో కొనసాగించాలి. ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు అమలు చేయాల్సిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సవరణ చట్టం 2025లో తొలగించి ప్రమాదం సంభవించినప్పుడు రైతు బకాయిని వాయిదా వేయటం, కొంత తాత్కాలిక సహాయం అందించడానికి, నష్టపరిహారం ప్రకటించేందుకు వున్న సెక్షన్లను తొలగించడం మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక దృక్పధానికి ఉదాహరణ. విదేశీ ఇన్సూరెన్స్ అండ్ ఫైనాన్స్ సంస్థల తెర వెనుక ఆదేశాలను పాటించడం దుర్మార్గం. అనుగుణంగా ఇన్-పుట్ సబ్సిడీలను పెంచాల్సిన ఆవశ్యకత వుంది. పంటల బీమా పథకాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభాలను చేకూర్చేదిగా కాక, రైతులను సరిగా ఆదుకొనే రీతిలో విధివిధానాలను సవరించాలి.

# వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం

**జిల్లా అధికార ప్రతినిధి దేశాయ్ గురురాజ్**

**నందవరం పల్లె వెలుగు మార్చి 20**




జనతా వారధి రాష్ట్ర కార్యాలయం నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తరపున పాల్గొన్న జనతా వారధి జిల్లా కో కన్వీనర్ మరియు కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ౢాఎచీ మాధవ్ మరియు ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మరియు జనతా వారధి రాష్ట్ర కన్వీనర్ శ్రీ గొపి కృష్ణ మాట్లాడుచూ ఈ జనతా వారధి కార్యక్రమాన్ని ఎలా ముందుకి తీసుకొనిపోవాలనే అంశం మీద వివిద జిల్లాల కన్వీనర్లకు సూచనలు మరియు సలహాలు అందించారు. అలాగే జనతా వారధి ప్రాజెక్టు రాష్ట్ర ఇంచార్జి రాందేవ్ గారు మాట్లడుచూ రాష్ట్ర వ్యాప్తంగా జనతా వారధి వెబ్సైట్ కూడా ప్రారంభించడం శుభపరిణామం అని అలాగే ఈ వెబ్సైట్ నుండి ప్రజల కంప్లయింట్ ను ఎలా సబ్మిట్ చెయ్యాలనేది కూడా ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిద జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయానికి భూమి పూజ

**ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**







**నందవరం పల్లె వెలుగు మార్చి 20**



నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో నిర్మించనున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ క్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య ,మాజీ మార్కెట్ చైర్మన్ మాధవరావు మండల కన్వీనర్ కాసిం వలి రైస్ మిల్ నారాయణరెడ్డి , సొసైటీ చైర్మన్ గోపాల్ ,నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# యుద్ధాల్లో బలి అవుతున్న బాల్యం

-యుద్ధాలు దేశాలను గెలిపించవచ్చు,
-కానీ బాల్యాన్ని ఎప్పుడూ ఓడిస్తాయి.
-శాంతి సమాజం బాధ్యత
-బాలల భవిష్యత్తు మన చేతుల్లో ఉంది.

పల్లె వెలుగు

కాబట్టి యుద్ధాలను వ్యతిరేకించాలి. యుద్ధాలు ఆపాలి. శాంతిని కాపాడాలి. బాలల హక్కులను రక్షించాలి. బాలల రక్షణ అంటే మానవత్వ సంరక్షణ. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా మొదటగా నశించేది మానవత్వం, ఎక్కువగా నష్టపోయేది బాల్యం. బాంబులు పడుతున్నప్పుడు కూలిపోతున్నది కేవలం భవనాలు కాదు. వేలాది బాలల కలలు, భవిష్యత్తు కూడా. ఉక్రెయిన్, గాజా, ఇరాన్ వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు లక్షలాది పిల్లలను అనాథలుగా, శరణార్థులుగా మార్చుతున్నాయి. చదువు, ఆరోగ్యం, భద్రత వంటి ప్రాథమిక హక్కులు కూడా వారికి అందకుండా పోతున్నాయి. బాలలు యుద్ధాలకు కారణం కాకపోయినా, ప్రతి యుద్ధంలో అత్యధికంగా బాధపడుతున్నవారు వారే. అందుకే బాలల హక్కులను కాపాడటం అంటే యుద్ధాలను ఆపడం, శాంతిని కాపాడటం. యుద్ధాల వెనుక అసలు కారణాలు. ప్రపంచంలో ఎక్కువ యుద్ధాలు ప్రధానంగా నాలుగు అంశాల కోసం జరుగుతున్నాయి. మొదటిది రాజకీయ అధికారం. కొంతమంది నాయకులు 'విదేశీ శత్రువు' అనే బూచిని సృష్టించి జాతీయతను రెచ్చగొట్టి తమ అధికారాన్ని పటిష్టపరుచుకుంటారు. రెండవది ఆయుధ వ్యాపారం. ఆయుధ తయారీ సంస్థలు ప్రపంచంలో అత్యధిక లాభాలను పొందే రంగాల్లో ఒకటి. యుద్ధం మొదలైతే కోట్ల డాలర్ల వ్యాపారం జరుగుతుంది. మూడవది సహజ వనరులపై ఆధిపత్యం. చమురు, గ్యాస్, ఖనిజాలు, నీరు వంటి వనరుల కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. నాలుగవది మతం లేదా జాతీయత. ఇవి చాలాసార్లు నిజమైన కారణాలు కాకుండా ప్రజలను యుద్ధానికి ప్రేరేపించే ఒక ముసుగుగా ఉపయోగపడతాయి. ఈ నాలుగు కారణాల్లో ఒక్కటి కూడా సాధారణ ప్రజల ప్రయోజనం కోసం కాదు. లాభం కొద్ది మందికి, నష్టం కోట్లాది మందికి. మొదట బలయ్యేది బాలలే..ఆధునిక యుద్ధాల్లో మరణించే వారిలో ఎక్కువ మంది సైనికులు కాదు, సాధారణ ప్రజలు. అందులో పెద్ద భాగం బాలలే. అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం ఆధునిక యుద్ధాల్లో సుమారు 90 శాతం మరణాలు సాధారణ ప్రజలవే. బాలలను కోల్పోతే మనం మన భవిష్యత్తును కోల్పోతున్నాం. ఎవరి లాభంకోసమైనా బాలల రక్తాన్ని ఖర్చు



చేయడం మానవత్వానికే మచ్చ. బాలలు యుద్ధాలకు కారణం కాదు. కానీ ప్రతి యుద్ధంలో పెద్ద సంఖ్యలో బాధితులు వారే. ఉక్రెయిన్ యుద్ధం బాలల జీవితాలపై ప్రభావం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతోంది. దీని ప్రభావం లక్షలాది కుటుంబాలపై పడింది. నివేదికల ప్రకారం 2022 నుంచి కనీసం 3200 మంది బాలలు చనిపోయారు లేదా గాయపడ్డారు. ఒక్క 2025లోనే 92 మంది బాలలు మరణించగా, 652 మంది గాయపడ్డారు. దేశంలోని మూడింట ఒక వంతు బాలలు మానసిక గాయాలకు గురయ్యారు. పాఠశాలలు ధ్వంసం కావడం, విద్యుత్ సౌకర్యాలపై దాడులు జరగడం వల్ల పిల్లలు చదువు, ఆరోగ్య సేవలు కోల్పోతున్నారు. చాలామంది శరణార్థులుగా మారిపోయారు.గాజా యుద్ధం ఒక తరం నాశనం 2023 అక్టోబర్ నుంచి కొనసాగుతున్న గాజా యుద్ధం బాలలపై అత్యంత దారుణ ప్రభావం చూపింది. నివేదికల ప్రకారం 21 వేలకు పైగా బాలలు చనిపోయారు. 44 వేలకుపైగా బాలలు గాయపడ్డారు. వారిలో వేలాది మంది శాశ్వత వికలాంగులయ్యారు. 56 వేలకుపైగా బాలలు తమ తల్లిదండ్రులను కోల్పోయారు. పాఠశాలలు, ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. ఆహారం లేక వేలాది బాలలు ఆకలి చావు అంచున ఉన్నారు. ఈ యుద్ధం వేలాది బాలలను అనాథలుగా, భయంతో జీవించేలా చేసింది. ప్రతి బాంబు వెనుక కనీసం ఒక బాలుడి/బాలిక కల చనిపోతున్నది.ఇరాన్ యుద్ధం పాఠశాలలపై దాడులు..ఫిబ్రవరి 2026 లో ప్రారంభమైన ఇరాన్ యుద్ధం కూడా బాలలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రారంభ దాడుల్లోనే 180 నుండి 200 మంది బాలలు మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఒక పాఠశాలపై జరిగిన దాడిలో 168 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. పలు పాఠశాలలు, ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. విద్య, ఆరోగ్య సేవలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బాలలపై జరుగుతున్న ఆరు తీవ్రమైన ఉల్లంఘనలు. ప్రపంచ సంఘర్షణల్లో బాలలపై ఆరు ప్రధాన ఉల్లంఘనలు జరుగుతున్నాయి. బాలలను చంపడం లేదా గాయపరచడం. బాలలను సైనికులుగా ఉపయోగించడం. పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు. లైంగిక హింస, బాలల అపహరణ. మానవతా సహాయాన్ని నిరాకరించడం. ఇవి అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకం అయినప్పటికీ యుద్ధాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సంక్షోభం. ప్రపంచంలో కోట్లాది బాలలు యుద్ధ ప్రభావంలో జీవిస్తున్నారు. నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 47.3 కోట్ల బాలలు ఘర్షణాత్మక ప్రాంతాల్లో జీవిస్తున్నారు. ప్రతి రోజూ సగటున 23 మంది బాలలు బాంబు దాడుల్లో గాయపడుతున్నారు. లేదా చనిపోతున్నారు. పాఠశాలలపై దాడులు గణనీయంగా పెరిగాయి. లక్షలాది బాలలు స్కూల్‌కు వెళ్లలేకపోతున్నారు. కోట్లాది బాలలు శరణార్థులుగా మారిపోయారు. యుద్ధం వారి జీవితాలను శాశ్వతంగా మార్చేస్తోంది. యుద్ధం ఎప్పుడూ సమస్యకు పరిష్కారం కాదు. దేశాలు సంభాషణలు, చర్చలు, డిప్లమసీకి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతర్జాతీయ చట్టాలను బలోపేతం చేయాలి. ఆయుధ వ్యాపారంపై నియంత్రణ ఉండాలి. నాయకుల జవాబుదారీతనం పెరగాలి. ప్రజలు కూడా యుద్ధాలకు వ్యతిరేకంగా శాంతి కోసం గొంతెత్తాలి.బాలలు శాంతి దూతలు బాలలు యుద్ధాలకు కారణం కాదు. కానీ వారు బాధితులు. అందువల్ల వారిని "బలి"గా కాదు, "శాంతి దూతలు"గా చూడాలి. పాఠశాలలు, బాలల క్లబ్బులు, లైబ్రరీల్లో శాంతి కోసం డ్రాయింగ్ కార్యక్రమాలు, కథలు, నాటికలు, కళా ప్రదర్శనలు నిర్వహించాలి. సోషల్ మీడియాలో శాంతి సందేశాన్ని విస్తరించాలి. బాలల రక్తంతో లభించే ఎలాంటి విజయమైనా అన్యాయమైనదే. యుద్ధాలు ఎప్పుడూ శాంతిని తీసుకురావు. అవి కేవలం మరిన్ని కన్నీళ్లు, మరిన్ని చావులు, మరిన్ని అనాథలను మాత్రమే సృష్టిస్తాయి. బాంబు పడిన ప్రతిసారీ చిన్నారుల కలలు చనిపోతాయి. ప్రతి యుద్ధం ఒక తరం భవిష్యత్తును నాశనం చేస్తుంది. బాలలు చదువుకోవాలి, ఆడుకోవాలి, కలలు కనాలి. కానీ యుద్ధం వారిని భయం, ఆకలి, నిరాశల మధ్య బతికేలా చేస్తోంది. ప్రపంచం ఇప్పుడు ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. బాలల రక్షణ ముందా? యుద్ధాల రాజకీయ ప్రయోజనాలా? నిర్ణయించుకోవాలి. ఒక చిన్నారి చనిపోతే ఒక కుటుంబం మాత్రమే కాదు. ఒక సమాజం నష్టపోతుంది. బాలల భవిష్యత్తు మన చేతుల్లో ఉంది. కాబట్టి యుద్ధాలను వ్యతిరేకించాలి. యుద్ధాలు ఆపాలి. శాంతిని కాపాడాలి. బాలల హక్కులను రక్షించాలి. బాలల రక్షణ అంటే మానవత్వ సంరక్షణ.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త... రైతులు అప్రమత్తంగా ఉండాలి : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

అప్రమత్తంగా ఉందాం - సైబర్ నేరాలను అరికడదాం.

ప్రభుత్వ పథకాల పేరుతో నకిలీ కాల్స్ వస్తే నమ్మి, లింక్స్ క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దు.

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలలో జమ అవుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు, ఓటీపీ ఫోన్‌లో చెప్తే మోసపోతారన్నారు.ప్రభుత్వ పథకాల పేరుతో నకిలీ కాల్స్ నమ్మి, లింక్స్ క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని, అనుమానం వస్తే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా "అన్నదాత సుఖీభవ", "పీఎం కిసాన్" పథకాల ద్వారా అర్హులైన రైతుల ఖాతాల్లోకి ఆర్థిక సాయాన్ని జమ చేస్తోంది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.సైబర్ నేరగాళ్ల మోసాల పద్ధతులు:నకిలీ కాల్స్: "అన్నదాత సుఖీభవ" పథకం నిధులు మీ ఖాతాలో జమ అయ్యాయి, కానీ కన్ఫర్మ్ చేయడానికి మీ ఏటీఎం కార్డు నంబర్, పిన్, లేదా ఓటీపీ చెప్పాలని ఫోన్ చేస్తారు. నకిలీ లింక్స్: వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ (సామీా) ద్వారా వచ్చే లింక్‌లను క్లిక్ చేసి, మీ వ్యక్తిగత బ్యాంక్ వివరాలను నమోదు చేయమని అడుగుతారు. కెవైసి పేరుతో మోసం: రైతు భరోసా/పీఎం కిసాన్ కేవైసీ పెండింగ్‌లో ఉందని నమ్మించి, ఫోన్‌లోనే ఆధార్ వివరాలు తీసుకుని డబ్బులు కాజేస్తారు.కర్నూలు ఎస్పీ సూచనలు ...ప్రజలు లేదా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:1. ఓటీపీ షేర్ చేయొద్దు...బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ ఫోన్ చేసి ఓటీపీ, పిన్ నంబర్ అడగరు. 2. నుమానాస్పద లింక్స్.. ఎటువంటి అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దు. 3. వెరిఫై చేసుకోండి: నిధులు జమ అయ్యాయో లేదో తెలుసుకోవడానికి మీ బ్యాంక్ పాస్ బుక్ అప్‌డేట్ చేసుకోండి లేదా అధికారిక వెబ్‌సైట్ చూడండి. 4. సహాయం కోసం: ఏదైనా అనుమానం ఉంటే దగ్గరలోని రైతు భరోసా కేంద్రం లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించండి.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

## నేడు కర్నూలు నగరంలో రంజాన్ సందర్బంగా ట్రాఫిక్ మళ్లింపు... ఎస్పీ విక్రాంత్ పాటిల్



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం ఉదయం 6 గంటల నుంచి ప్రార్థనలు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్ళింపు ఉంటుందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాదు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు కర్నూలు టౌన్‌లోకి రాకుండా తిప్పమ్మ కొట్టం నుంచి నేషనల్ హైవే మీదికి మళ్లిస్తారు.ఆర్టీసీ బస్టాండు ఔట్ గేటు నుంచి ఆర్టీసీ బస్సులను బళ్లారి చౌరస్తా నుంచి గుత్తి పెట్రోల్ బంకు మీదుగా బిర్లా జంక్షన్, సీ. క్యాంపు సర్కిల్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు మీదుగా మళ్లిస్తారు. అలాగే నంద్యాల చెక్‌పోస్టు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను మద్దూరునగర్ నుంచి డైవర్షన్ చేసి బిర్లా జంక్షన్, గుత్తి పెట్రోల్ బంకు మీదుగా ఆర్టీసీ బస్టాండుకు మళ్లిస్తారని తెలిపారు.

## కర్నూలు నగరాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

నగరపాలక ప్రత్యేక అధికారిణి, జిల్లా కలెక్టర్ ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు నగరాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని జిల్లా కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. శుక్రవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆమె తన ఛాంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.విశ్వనాథ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నగర పరిపాలనలో సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం తన కార్యాలయంలో కర్నూలు నగరపాలక సంస్థ పూర్తి మ్యాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పన్ను వసూళ్ల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాల అమలు స్థితిపై ఆరా తీశారు. అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, వేసవిలో తాగునీటి సరఫరాపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద దివ్యాంగులకు చీరలు పంపిణీ



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక జగజ్జనని నగర్ ఆరవ వార్డు నందు డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో రంజాన్ పండగ సందర్భంగా డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం దగ్గర నిరుపేద దివ్యాంగ కుటుంబాలకు మరియు నిరుపేద ముస్లిం మహిళలకు దాతల సహకారంతో దాదాపుగా వందమంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల బ్లడ్ బ్యాంకు ఎండి అచ్చు గారు హాజరై నిరుపేదది ఆ కుటుంబాలకు నిరుపేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నంద్యాల బ్లడ్ బ్యాంకు ఎండి అచ్చు మాట్లాడుతూ. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తమ వంతుగా చీరల పంపిణీ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించామని భవిష్యత్తులో కూడా దివ్యాంగుల కోసం సహాయ సహకారాలు అందిస్తామని ఇప్పటికే దివ్యాంగులకు ఉచితంగా బ్లడ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డిజేబుల్డ్ రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వల్లి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రంజాన్ మాసములో దాతల సహకారంతో నిరుపేద దివ్యాంగుల కుటుంబాలకు మరియు పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోపా, మరియు చీరలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు మనన్,ఖాదర్ బాషా,ఇలియస్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


## పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు



పల్లె వెలుగు

మదనపల్లి టౌన్ రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అందించే శాఖలు రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని, వాణిజ్య కార్యకలాపాలు, వస్తువుల, సేవల వినియోగంపై జిఎస్‌టి వసూళ్లు పక్కాగా జరగాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా శాఖ, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ కలెక్టర్ కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పంచాయతీ పరిధిలో వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో, గృహ పన్నుల కంటే వాణిజ్య సంస్థల నుంచి సరైన పన్నుల వసూళ్లు జరగడం అత్యంత అవసరమని సూచించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ, పంచాయితీ పరిధి వెలుపల ఉన్న పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలపై దృష్టి సారించి,తగిన విధంగా ప్రొపోర్షనల్ టాక్స్ వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పన్ను వసూళ్లలో ఏవైనా లోపాలను ఉన్నట్లు గుర్తిస్తే వాటిని వెంటనే సరిచేసే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిఎస్‌టి నంబర్ల ఆధారంగా వ్యాపార లావాదేవీలను పరిశీలించి, నాన్-జెన్యూన్ రిటర్న్ ఫైలర్స్‌పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ విషయాలకు సంబంధించి ప్రత్యేక మానిటరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసుకొని రోజువారీ పురోగతిని సమీక్షించాలని పేర్కొన్నారు. అన్ని శాఖల నుంచి ప్రతి వారం బిల్లుల ప్రాసెసింగ్‌కు సంబంధించిన సమాచారం సేకరించి, కమర్షియల్ టాక్స్ శాఖతో పంచుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, సమాచార మార్పిడిని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఏ శాఖ నుంచి సహకారం లోపించినా, వెంటనే మానిటరింగ్ విభాగానికి తెలియజేసి లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యాచరణ అంశాలపై అన్ని శాఖలు సమగ్ర నివేదికను సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో పన్నుల వసూళ్లలో పారదర్శకత, సమర్థతను పెంపొందించడంతో పాటు ఆదాయ వృద్ధి సాధించడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మైన్స్ తదితర ఆదాయ వనరుల శాఖలు తమ లావాదేవీలను క్రమబద్ధంగా నమోదు చేసి పన్ను చెల్లింపులను నిర్ధారించి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. జిఎస్‌టి వసూళ్లపై పెండింగ్‌లో ఉన్న బకాయిలు, కేసుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ శాఖలు, కాంట్రాక్టర్లు నుండి రావలసిన వసూళ్లకు సంబంధించిన వివరాలను వివిధ శాఖల అధికారులు జిఎస్‌టి శాఖ అధికారులకు అందజేసి సమన్వయంతో కలిసి పనిచేసి జిఎస్‌టి వసూళ్లపై పెండింగ్ జిఎస్‌టి బకాయాలను సమీక్షించుకొని వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌పై అవగాహన పెంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ కు ఎక్సైజ్ శాఖ, రవాణా శాఖ, జిఎస్‌టి, డిపిఒ, బిఎస్‌డబ్ల్యూఒ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, మైనింగ్, అటవీ శాఖ, మదనపల్లి, పుంగనూరు, బి.కొత్తకోట మున్సిపల్ అధికారులు, ఆయా శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలపై చర్చలు జరపాలి



కాకినాడ ప్రభుత్వం సామాన్య ఆసుపత్రి, రంగరాయ మెడికల్ కళాశాలలో సేవలందిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు, సెలవులు, ఇతర సమస్యలపై కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం తక్షణమే చర్చలు జరపాలని సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం జిజిహెచ్ మెయిన్ గేటు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ 2025 జూన్ 1 నుంచి జిజిహెచ్, ఆర్‌ఎంసిల్లో సెక్యూరిటీ నిర్వహణ కాంట్రాక్టు పొందారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పిఎఫ్, ఇఎస్ఐ చెల్లిస్తూ సెక్యూరిటీ గార్డ్స్‌కు నెలకు రూ.13,960 చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.12,099 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు రద్దు చేసి కార్మికుల జీతాల్లో కోత విధిస్తున్నారన్నారు. సిఐటియులో చేరిన సెక్యూరిటీ గార్డ్స్‌ను విధులకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ఇప్పటికే జిజిహెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్లకు రాతపూర్వకంగా తెలిపామన్నారు. వారు జోక్యం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# సేద్యంలో సగభాగమైన ఆమెకు న్యాయం ఏదీ

పల్లె వెలుగు

ప్రపంచ వ్యాప్తితంగా మహిళల గురించి ఆలోచింపజేస్తున్న రోజు. 2026ను అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరంగా జరుపుకుందామని ఐక్యరాజ్యసమితి తన ఆహార వ్యవసాయ సంస్థ ద్వారా ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ”యుద్ధాల” మాయల్లో మునిగిన దేశాలకు ఇది వినిపించనేలేదు. అయినా మన వంటి దేశంలో కొందరు దీన్ని ప్రత్యేకమైన రోజుగా జరుపుకున్నారు. అందులో ”ప్రజా సైన్స్ ప్రచార సంస్థ” భాగం పంచుకొన్నది. తన జీవిత కాలంలో దేశానికి అత్యంత కీలకమైన ఆహార భద్రతకు తగిన వ్యవసాయ రంగం కోసం పాటుబడటమే కాకుండా, ఆహార ఉత్పాదనకు ఎంతో ముఖ్యమైన రైతుల గురించి కూడా ఆలోచించారు ప్రొ॥స్వామినాథన్. ఆయన తన అవగాహనను, ఆశయాలను ప్రతిబింబించేలాడరాజ్యసభ సభ్యుడిగానూ, జాతీయ రైతు నివేదిక చైర్మన్ గానుడవ్యవసాయానికి కీలకమైన మహిళా రైతుల గురించి చర్చించారు. వారికి తగిన భాగస్వామ్యం కల్పించలేని వ్యవసాయ రంగం, ఆహార ఉత్పత్తి నిరంతరం సంక్షోభంలోనే ఉంటుందన్నారు. ఆయన వారసులుగా సౌమ్య, మధుర, నిత్య స్వామినాథన్‌లు మనల్ని చైతన్యపరుస్తూనే ఉన్నారు. వారు తరచుగా తమ అవగాహనను తెలిపే విషయాలను బహిరంగ చర్చకు పెడుతూనే ఉన్నారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా రైతుల గురించిన విషయాలను మీడియా ద్వారా (ది హిందూ) ప్రస్తావించారు. వాటిని క్లుప్తంగా మీ ముందుంచే ప్రయత్నమిది. డా॥సౌమ్య స్వామినాథన్ గుర్తుచేసిన అతి ముఖ్యమైన అంశాన్ని మొదట ప్రస్తావించుకుందాం. భారత దేశంలో ఇప్పటి వరకు ఏ విధమైన భద్రతా లేని వ్యవసాయ వృత్తిలో ఆధారపడిన మహిళల గురించి ఆమె చర్చించారు. మహిళా రైతుల హక్కులను కాపాడడం ద్వారానే దేశం ఆశించే పర్యావరణ రక్షణ, జీవ వైవిధ్యం, పౌష్టికాహార లభ్యతకు తగిన సుస్థిర వ్యవసాయం సాధ్యపడుతుంది. స్వామినాథన్ ఆశించిన వనరుల పొదుపు, సమగ్ర వ్యవసాయ విధానాలు, సరైన ఆహార లభ్యత, హేతుబద్ధమైన వ్యాపార సౌకర్యాలు పెరగాలంటే, మహిళా వ్యవసాయదారుల పాత్ర పెరగాలి. పిండి పదార్థాల కేంద్రంగా ఇప్పుడు నడిచే ఆహార పంపిణీడపూర్తిగా పోషకాలిచ్చే తిండిగింజలు, మాంసం, గుడ్లు, చేపల దిశలోకి మారాలి. అందుకే స్వామినాథన్ మహిళా రైతులకు వ్యవసాయ వనరులపై హక్కు, గొడ్డు చాకిరిని తగ్గించే టెక్నాలజీలు, శాస్త్రీయతను పెంచే జీవన విధానాలు కావాలన్నారు. ఆ స్థాయికి చేరుకున్నప్పుడే భారతదేశ వ్యవసాయం, ఆహార సముపార్జన పరిపూర్ణమౌతుంది. కేవలం నినాదాలతో, ప్రచార ప్రకటనల ద్వారా దేశం స్వయంసమృద్ధి సాధించలేదు. ఈ సందర్భంగా ప్రొ॥మధురా స్వామినాథన్ ప్రస్తావించిన అంశాలను చెప్పుకుందాం. సమాజ మనుగడకు కీలకమైన ఆహార ఉత్పత్తిలో మహిళ పాత్ర ఎంత? దురదృష్టవశాత్తు మన ప్రభుత్వాల దగ్గర ఈ అంశంపై సరైన గణాంకాలు (అంచనాలు) లేవు. నిజానికి వ్యవసాయ రంగంలో పంటల సాగు, పశు పక్ష్యాదుల పెంపకం, చేపలు, రొయ్యల ఉత్పత్తి, సిల్కు, తేనె వంటి ఉప వృత్తులలో సింహ భాగం మహిళల ద్వారానే నడుస్తుందని అర్థమౌతూనే ఉంది. అయినా చాలా దేశాల్లో ఈ విషయాన్ని కీలకమైన అంశంగా పరిగణించటం లేదు. ఈ దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు కలిగించేదే ఈ 2026 మహిళా రైతుల సంవత్సరం ముఖ్య ఉద్దేశం. వ్యవసాయ అధ్యయన సంస్థ, (బెంగళూరు), పారి (బాంబే) వారు నిర్వహించిన నమూనా అధ్యయనాల్ని గమనిస్తే కొన్ని విషయాలు అర్థమౌతాయి. ఆ అధ్యయనాలు రెండు విభిన్న ప్రాంతాల్లో జరిగాయి. మొదటిది ఉత్తరప్రదేశ్‌లో, రెండోది తమిళనాడులో. ఈ రెండు రాష్ట్రాల్లో, రెండు గ్రామాల వ్యవసాయదారుల స్థితిగతులను పరిశీలించారు. ముఖ్యంగా గ్రామీణుల్లో అధిక సంఖ్యాకులు వ్యవసాయంపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడున్నారు. మహిళల్లో ఎక్కువ మంది స్వయం ఉపాధి వృత్తిగా వ్యవసాయం (పంటల సాగు, పశుపోషణ) చేస్తున్నారు. ముఖ్యంగా పంట విత్తటం, నాడటం, కలుపు తీయటం, కోత కోయటం, నూర్చటం, గింజ శుభ్రపరచడం వంటి పనులను మహిళలే ఎక్కువగా చేస్తున్నారు. ఈ నమూనా సర్వే తెలిపినదాన్ని బట్టి వీరు సంఖ్యాపరంగా సుమారు 46.5 శాతంగా ఉన్నారు. గత పదేళ్లలో వీరి సంఖ్య 9-10 శాతం పెరిగిందని అర్థమౌతున్నది. అంటే దేశ స్థాయిలో వీరు (వ్యవసాయం స్వయం ఉపాధిగా చేస్తున్నవారు) 12 కోట్ల మంది ఉంటారు. కేవలం దినసరి కూలి మీద బతికే వారు 12.5 కోట్ల మంది పైగా ఉన్నారు. సమాంతరంగా సుమారు 24.7 కోట్ల మంది మగవారున్నారు. వ్యవసాయంలో మరో ముఖ్య భాగమైన పశుపక్ష్యాదుల పెంపకంలో దాదాపు గ్రామంలోని మధ్య తరగతి, బీద మహిళలు ఇమిడిపోయారు. జాతీయ స్థాయిలో 4 కోట్ల కుటుంబాలు ఈ వ్యవసాయ అనుబంధ పనులలో బతుకుతున్నారు. ఈ అంచనాలు అన్ని ప్రాంతాలకు తగినవి కావు. మొత్తం మీద వ్యవసాయంలో అత్యంత కీలకమైన దినసరి కూలీల పాత్ర చాలా ఎక్కువని తేలింది. అయితే వారు కేవలం వ్యవసాయం మీదే ఆధారపడడం లేదు. వీళ్ల దినసరి కూలిలోనే వ్యత్యాసం ఎక్కువగా ఉంటుంది. కేరళలో రోజుకు రూ.600 పైగా లభిస్తుంటే, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో వీరికి సగటున రోజుకు రూ.300 అందుతాయి. పాడి పశువులు, పక్షుల పెంపకం ద్వారా కొందరికి (2-3 గంటల పని) సగటున రూ.100 అందుతున్నాయి. పంటల సాగు స్వయంగా చేసే మహిళల ఆదాయాల్లో కూడా వ్యత్యాసాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో సాలీనా రూ.16,000 లభిస్తుంటే, తమిళనాడులో సాలీనా రూ.24,000 వస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది మహిళలకు వచ్చే ఆదాయం ఆశాజనకంగా లేదు. ఈ అధ్యయనాలు సూచించే ముఖ్యాంశాలు దేశ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది మహిళలు వ్యవసాయ వృత్తిలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడి బతుకుతున్నారు. గ్రామీణ మహిళా రైతులు తమ పూర్తి ఉపాధి కోసం పంటల సాగు, పాడి, పక్షుల పెంపకంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. కేవలం 10 శాతం మందికే వ్యవసాయ వనరులపై హక్కులున్నాయి. ప్రభుత్వ రాయితీలు, పథకాలు, హక్కులు ఏవీ వారికి వర్తించవు. మహిళా వ్యవసాయ కూలీలు 'దినసరి కూలి' రీత్యా అనేక ప్రతికూలతలలోకి నెట్టబడుతున్నారు. మన దేశంలో ప్రభుత్వాలు, వ్యసాయంలోని అతి ముఖ్యమైన అంశాన్నిడఅంటే మహిళా రైతు హక్కులను పరిరక్షించడంలో వెనకబడుతున్నాయి. పేరుకు చట్టాలున్నా ఆచరణలో అవి అమలు కావటం లేదు. ”2026 మహిళా రైతుల సంవత్సరం” మన ప్రభుత్వాల వరవడిని మార్చాలని ఆశిద్దాం!నిజానికి వ్యవసాయ రంగంలో పంటల సాగు, పశుపక్ష్యాదుల పెంపకం, చేపలు, రొయ్యల ఉత్పత్తి, సిల్కు, తేనె వంటి ఉప వృత్తులలో సింహ భాగం మహిళల ద్వారానే నడుస్తుందని అర్థమౌతూనే ఉంది. అయినా చాలా దేశాల్లో ఈ విషయాన్ని కీలకమైన అంశంగా పరిగణించటం లేదు. ఈ దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు కలిగించేదే ఈ 2026 మహిళా రైతుల సంవత్సరం ముఖ్య ఉద్దేశం. వ్యవసాయ అధ్యయన సంస్థ, (బెంగళూరు), పారి (బాంబే) వారు నిర్వహించిన నమూనా అధ్యయనాల్ని గమనిస్తే కొన్ని విషయాలు అర్థమౌతాయి. ఆ అధ్యయనాలు రెండు విభిన్న ప్రాంతాల్లో జరిగాయి. మొదటిది ఉత్తరప్రదేశ్‌లో, రెండోది తమిళనాడులో. ఈ రెండు రాష్ట్రాల్లో, రెండు గ్రామాల వ్యవసాయదారుల స్థితిగతులను పరిశీలించారు. ముఖ్యంగా గ్రామీణుల్లో అధిక సంఖ్యాకులు వ్యవసాయంపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడున్నారు. మహిళల్లో ఎక్కువ మంది స్వయం ఉపాధి వృత్తిగా వ్యవసాయం (పంటల సాగు, పశుపోషణ) చేస్తున్నారు. ముఖ్యంగా పంట విత్తటం, నాడటం, కలుపు తీయటం, కోత కోయటం, నూర్చటం, గింజ శుభ్రపరచడం వంటి పనులను మహిళలే ఎక్కువగా చేస్తున్నారు. ఈ నమూనా సర్వే తెలిపినదాన్ని బట్టి వీరు సంఖ్యాపరంగా సుమారు 46.5 శాతంగా ఉన్నారు. గత పదేళ్లలో వీరి సంఖ్య 9-10 శాతం పెరిగిందని అర్థమౌతున్నది. అంటే దేశ స్థాయిలో వీరు (వ్యవసాయం స్వయం ఉపాధిగా చేస్తున్నవారు) 12 కోట్ల మంది ఉంటారు. కేవలం దినసరి కూలి మీద బతికే వారు 12.5 కోట్ల మంది పైగా ఉన్నారు. సమాంతరంగా సుమారు 24.7 కోట్ల మంది మగవారున్నారు. వ్యవసాయంలో మరో ముఖ్య భాగమైన పశుపక్ష్యాదుల పెంపకంలో దాదాపు గ్రామంలోని మధ్య తరగతి, బీద మహిళలు ఇమిడిపోయారు. జాతీయ స్థాయిలో 4 కోట్ల కుటుంబాలు ఈ వ్యవసాయ అనుబంధ పనులలో బతుకుతున్నారు. ఈ అంచనాలు అన్ని ప్రాంతాలకు తగినవి కావు. మొత్తం మీద వ్యవసాయంలో అత్యంత కీలకమైన దినసరి కూలీల పాత్ర చాలా ఎక్కువని తేలింది. అయితే వారు కేవలం వ్యవసాయం మీదే ఆధారపడడం లేదు. వీళ్ల దినసరి కూలిలోనే వ్యత్యాసం ఎక్కువగా ఉంటుంది. కేరళలో రోజుకు రూ.600 పైగా లభిస్తుంటే, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో వీరికి సగటున రోజుకు రూ.300 అందుతాయి. పాడి పశువులు, పక్షుల పెంపకం ద్వారా కొందరికి (2-3 గంటల పని) సగటున రూ.100 అందుతున్నాయి. పంటల సాగు స్వయంగా చేసే మహిళల ఆదాయాల్లో కూడా వ్యత్యాసాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో సాలీనా రూ.16,000 లభిస్తుంటే, తమిళనాడులో సాలీనా రూ.24,000 వస్తున్నట్లు గణాంకాలు



సూచిస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది మహిళలకు వచ్చే ఆదాయం ఆశాజనకంగా లేదు. ఈ అధ్యయనాలు సూచించే ముఖ్యాంశాలు దేశ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది మహిళలు వ్యవసాయ వృత్తిలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడి బతుకుతున్నారు. గ్రామీణ మహిళా రైతులు తమ పూర్తి ఉపాధి కోసం పంటల సాగు, పాడి, పక్షుల పెంపకంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. కేవలం 10 శాతం మందికే వ్యవసాయ వనరులపై హక్కులున్నాయి. ప్రభుత్వ రాయితీలు, పథకాలు, హక్కులు ఏవీ వారికి వర్తించవు. మహిళా వ్యవసాయ కూలీలు 'దినసరి కూలి' రీత్యా అనేక ప్రతికూలతలలోకి నెట్టబడుతున్నారు. మన దేశంలో ప్రభుత్వాలు, వ్యసాయంలోని అతి ముఖ్యమైన అంశాన్నిడఅంటే మహిళా రైతు హక్కులను పరిరక్షించడంలో వెనకబడుతున్నాయి. పేరుకు చట్టాలున్నా ఆచరణలో అవి అమలు కావటం లేదు. ”2026 మహిళా రైతుల సంవత్సరం” మన ప్రభుత్వాల వరవడిని మార్చాలని ఆశిద్దాం!మన దేశంలో ప్రభుత్వాలు, వ్యసాయంలోని అతి ముఖ్యమైన అంశాన్నిడఅంటే మహిళా రైతు హక్కులను పరిరక్షించడంలో వెనకబడుతున్నాయి. పేరుకు చట్టాలున్నా ఆచరణలో అవి అమలు కావటం లేదు. ”2026 మహిళా రైతుల సంవత్సరం” మన ప్రభుత్వాల వరవడిని మార్చాలని ఆశిద్దాం!నిజానికి వ్యవసాయ రంగంలో పంటల సాగు, పశుపక్ష్యాదుల పెంపకం, చేపలు, రొయ్యల ఉత్పత్తి, సిల్కు, తేనె వంటి ఉప వృత్తులలో సింహ భాగం మహిళల ద్వారానే నడుస్తుందని అర్థమౌతూనే ఉంది. అయినా చాలా దేశాల్లో ఈ విషయాన్ని కీలకమైన అంశంగా పరిగణించటం లేదు. ఈ దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు కలిగించేదే ఈ 2026 మహిళా రైతుల సంవత్సరం ముఖ్య ఉద్దేశం. వ్యవసాయ అధ్యయన సంస్థ, (బెంగళూరు), పారి (బాంబే) వారు నిర్వహించిన నమూనా అధ్యయనాల్ని గమనిస్తే కొన్ని విషయాలు అర్థమౌతాయి. ఆ అధ్యయనాలు రెండు విభిన్న ప్రాంతాల్లో జరిగాయి. మొదటిది ఉత్తరప్రదేశ్‌లో, రెండోది తమిళనాడులో. ఈ రెండు రాష్ట్రాల్లో, రెండు గ్రామాల వ్యవసాయదారుల స్థితిగతులను పరిశీలించారు. ముఖ్యంగా గ్రామీణుల్లో అధిక సంఖ్యాకులు వ్యవసాయంపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడున్నారు. మహిళల్లో ఎక్కువ మంది స్వయం ఉపాధి వృత్తిగా వ్యవసాయం (పంటల సాగు, పశుపోషణ) చేస్తున్నారు. ముఖ్యంగా పంట విత్తటం, నాడటం, కలుపు తీయటం, కోత కోయటం, నూర్చటం, గింజ శుభ్రపరచడం వంటి పనులను మహిళలే ఎక్కువగా చేస్తున్నారు. ఈ నమూనా సర్వే తెలిపినదాన్ని బట్టి వీరు సంఖ్యాపరంగా సుమారు 46.5 శాతంగా ఉన్నారు. గత పదేళ్లలో వీరి సంఖ్య 9-10 శాతం పెరిగిందని అర్థమౌతున్నది. అంటే దేశ స్థాయిలో వీరు (వ్యవసాయం స్వయం ఉపాధిగా చేస్తున్నవారు) 12 కోట్ల మంది ఉంటారు. కేవలం దినసరి కూలి మీద బతికే వారు 12.5 కోట్ల మంది పైగా ఉన్నారు. సమాంతరంగా సుమారు 24.7 కోట్ల మంది మగవారున్నారు. వ్యవసాయంలో మరో ముఖ్య భాగమైన పశుపక్ష్యాదుల పెంపకంలో దాదాపు గ్రామంలోని మధ్య తరగతి, బీద మహిళలు ఇమిడిపోయారు. జాతీయ స్థాయిలో 4 కోట్ల కుటుంబాలు ఈ వ్యవసాయ అనుబంధ పనులలో బతుకుతున్నారు. ఈ అంచనాలు అన్ని ప్రాంతాలకు తగినవి కావు. మొత్తం మీద వ్యవసాయంలో అత్యంత కీలకమైన దినసరి కూలీల పాత్ర చాలా ఎక్కువని తేలింది. అయితే వారు కేవలం వ్యవసాయం మీదే ఆధారపడడం లేదు. వీళ్ల దినసరి కూలిలోనే వ్యత్యాసం ఎక్కువగా ఉంటుంది. కేరళలో రోజుకు రూ.600 పైగా లభిస్తుంటే, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో వీరికి సగటున రోజుకు రూ.300 అందుతాయి. పాడి పశువులు, పక్షుల పెంపకం ద్వారా కొందరికి (2-3 గంటల పని) సగటున రూ.100 అందుతున్నాయి. పంటల సాగు స్వయంగా చేసే మహిళల ఆదాయాల్లో కూడా వ్యత్యాసాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో సాలీనా రూ.16,000 లభిస్తుంటే, తమిళనాడులో సాలీనా రూ.24,000 వస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మహిళా రైతు హక్కులను పరిరక్షించడంలో వెనకబడుతున్నాయి.

# ఇరాన్‌పై దాడి మిత్ర దేశాలపై బెదిరింపులకు దిగిన ట్రంప్



పల్లె వెలుగు

ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ ప్రారంభించిన దాడులు మంగళవారం నాడు పద్దెనిమిదవ రోజులో ప్రవేశించాయి. వాటికి దీటుగా టెహ్రాన్ కూడా ప్రతి దాడులతో బెంబేలెత్తిస్తున్నది. హార్ముజ్ జలసంధి ప్రాంతానికి వచ్చి అక్కడి నుంచి నౌకలకు రక్షణ కల్పించాలన్న ట్రంప్ కోరికను ఏ ఒక్క మిత్ర దేశం కూడా అంగీకరించలేదు. ఇది తమ యుద్ధం కాదని బయటకు చెప్పకుండానే ముఖం చాటేస్తుండటంతో ట్రంప్‌కు దిక్కుతోచక పిచ్చి ప్రేలాపనలకు దిగాడు. అమెరికా దాడులు ప్రారంభమైనప్పటి నుంచీ కొంత మంది అమెరికాకు వ్యతిరేకంగా ఇరాన్ పక్షాన చైనా, రష్యా ఎందుకు దాడుల్లో పాల్గొనటం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా తమతో కలసి దాడులకు పూనుకోవటంలేదని డోనాల్డ్ ట్రంప్ తన మిత్ర దేశాల మీద తిట్ల పురాణం ప్రారంభించాడు. చివరికి చైనా గనుక హార్ముజ్ జలసంధికి యుద్ధ నౌకలను పంపి ఇరాన్‌ను కట్టడి చేయకపోతే ఈ నెలాఖరులో బీజింగ్ పర్యటనను వాయిదా వేసుకుంటానని చైనాను కూడా బెదిరించాడు. మాకేం తొందరలేదు, వస్తే రా, లేకపోతే లేదు నీ ఇష్టం అన్నట్లుగా చైనా ఉంది. నాటోలో ఉన్న దేశాలే కాదు, ఇరాన్ దాడులకు గురవుతున్న గల్ఫ్ దేశాలు కూడా యుద్ధంలో దిగేందుకు అంగీకరించటం లేదు. ఇరాన్‌పై దాడులు ఎప్పుడు ముగుస్తాయన్నది మరొక ప్రశ్న. ప్రారంభించిన అమెరికాకే దిక్కు తోచటం లేదు. ఇరాన్ వైపు నుంచి ఇలాంటి ప్రతిఘటన ఉంటుందని తనకెవరూ చెప్పలేదని, నెపాన్ని డోనాల్డ్ ట్రంప్ స్వయంగా సలహాదారులు, నిఘా యంత్రాంగం మీద నెట్టేందుకు పూనుకున్నాడు. అయితే అలాంటిదేం లేదు, ముందుగానే ట్రంప్‌కు హెచ్చరికలు అందాయని వార్తలు. ఒకవైపు ఇరాన్‌లో వేలాది కేంద్రాలపై దాడులు చేశామని, దాని మిలిటరీ నడ్డి విరిచామని రోజూ డోనాల్డ్ ట్రంప్ చెబుతుంటాడు. అదే నిజమైతే జరుగుతున్న క్షిపణి దాడుల సంగతేమిటన్న ప్రశ్నకు సమాధానం చెప్పేవారు లేరు. మొత్తంగా నాశనం చేశావని ఎలాగూ చెప్పావు కదా. ఇంక చేయాల్సిందేమీ లేదని గౌరవప్రదంగా యుద్ధాన్ని ముగించవచ్చు కదా అని ట్రంప్ మిత్రుడే బహిరంగంగా చెప్పిన తరువాత కూడా అలాంటి చర్యకు పూనుకోలేదు. ఎవరికైనా మదం తలకెక్కినపుడు హితవచనాలు రుచించవు. పశ్చిమాసియా యుద్ధంలో పాల్గొనే ఉద్దేశం తమకు లేదని జర్మనీ పేర్కొన్నది. హార్ముజ్ జలసంధిలో నౌకల రక్షణకు మిలటరీని పంపాలనే కోరిక తమకు లేదని స్పష్టం చేసింది. ఆసియాలో అమెరికా అనుయాయి దేశం దక్షిణ కొరియా, అక్కడ అమెరికాకు తొమ్మిది మిలిటరీ కేంద్రాలు, వాటిలో అన్ని దళాలకు చెందిన 25 వేల మంది సైనికులు ఉన్నారు. తాము కూడా హార్ముజ్‌కు నౌకాదళాన్ని పంపటం లేదని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. తమ దేశంలో నిల్వ ఉంచిన ఆయుధాలను పశ్చిమాసియాకు తరలించారని, దీన్ని అవకాశంగా తీసుకొని ఉత్తర కొరియా దాడి చేస్తే తమ పరిస్థితి ఏమిటని కొద్ది రోజుల క్రితం దక్షిణ కొరియా అధ్యక్షుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఇంధన ఉత్పత్తుల ఎగుమతులపై పరిమితులు విధించనున్నట్లు చెప్పాడు. నౌకలను పంపే అంశం పరిశీలనలో లేదని జపాన్ ప్రధాని తకాయిచి పార్లమెంటులో చెప్పారు. ఆస్ట్రేలియా కూడా అదే బాటలో ఉంది. ఐరోపా యూనియన్ విదేశాంగ మంత్రి కాజా కలాస్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న చర్యలను మార్చాలనే కోరిక ఇప్పటికైతే తమకు లేదని చెప్పాడు. బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ కూడా తమ దేశం విస్తృత యుద్ధంలోకి రాదని అన్నాడు. ఇలావుండగాడయుద్ధ లక్ష్యాల గురించి ట్రంప్ మాట మార్చాడు. తాము ముడి చమురు కోసం ఇరాన్ మీద దాడి చేయలేదని ట్రంప్ చెప్పుకున్నాడు. హార్ముజ్ జలసంధిలో నౌకలు స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా తమ మిత్ర దేశాల కోసమే దాడి చేసినట్లు మాట మార్చాడు. అందుకుగాను ఆ ప్రాంతంలో రక్షణ కోసం చైనా, జపాన్ వంటి దేశాలు యుద్ధ నౌకలను పంపాలని అన్నాడు. తమకు చమురు అవసరం లేదని, కావాల్సిన దానికంటే రెండింతల ఎక్కువ ఉందని, మా మంచి మిత్రుల కోసమే దాడి చేశామని అన్నాడు. నిజానికి ఇతర దేశాలను రక్షించాలని తప్ప మా కోసం దాడులు చేయటం లేదన్నాడు. తమ మిత్ర దేశాలు ముఖ్యంగా నాటో దేశాల వైఖరి ఆశాభంగం కలిగించిందని ట్రంప్ చెప్పాడు. మేం మాత్రం వారికోసం ఎల్లవేళలా ఉండాలి, కాని వారు మాత్రం మాకోసం రారు అంటూ బి–2 స్పిరిట్ బాంబరు బొమ్మను చూపుతూ హార్ముజ్ జలసంధిని తెరిపించేందుకు మాకు ఎవరి అవసరమూ లేదని ఊగిపోయాడు. తమకు సహకరించకపోతే నాటోకు రానున్నది చెడు కాలమన్నాడు. ఇరాన్‌పై దాడులను ప్రారంభించినప్పటి నుంచి గల్ఫ్, ఇతర దేశాలను యుద్ధంలోకి లాగాలని అమెరికా తీవ్రంగా చేస్తున్న ప్రయత్నాలకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణుల వర్షం కురుస్తున్నప్పటికీ ప్రత్యక్షంగా దాడులకు గల్ఫ్ దేశాలు పూనుకోలేదు. అమెరికాను నమ్మి నిజంగా తమ దళాలను రంగంలోకి దింపితే తలెత్తే పర్యవసానాల గురించి పైకి చెప్పుకోవటం లేదుగానీ అవి తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. పొద్దున లేస్తే ఇరాన్‌తో ముఖాముఖాలు చూసుకోవాల్సింది తామనిడఈ రోజు అమెరికా ఉంటుంది, రేపు వెళ్లిపోతుంది. తాము శాశ్వతంగా బలమైన ఇరాన్‌తో వ్యవహరించాల్సి ఉంటుందని చెబుతున్నారు. తప్పనిసరై అమెరికా స్థావరాలు ఉన్న కారణంగా కొన్ని ఆయుధాలను గల్ఫ్ దేశాల మీద ప్రయోగించాల్సి వస్తోంది తప్ప తమ కేంద్రీకరణ అంతా ఇజ్రాయిల్ మీదనే అని తాజాగా ఇరాన్ ప్రకటించింది. అమెరికా యుద్ధ స్థావరాలున్న గల్ఫ్ దేశాల మీద దాడి చేస్తే అవి అమెరికాకు వ్యతిరేకంగా వ్యహరించాలనే ఎత్తుగడ ఉందని బహిరంగంగానే చెబుతున్నారు. తాజా పరిణామాల్లో మరో ముఖ్యాంశం ఏమంటే ఇరాన్‌పై అమెరికా దాడి రష్యాకు పెట్రో డాలర్లను కురిపిస్తోంది. ట్రంప్ అనుకున్నదొకటి అవుతున్నది ఒకటి. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయవద్దని ఆంక్షలు విధించిన అమెరికా ఇప్పుడు కొనుగోలు చేయవచ్చని అన్ని దేశాలకు అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించింది. నరేంద్రమోడీ సైతం ఈ పరిణామాన్ని ఊహించలేదు. ఏ మాత్రం పసిగట్టినా ట్రంప్ బెదిరించగానే రష్యా నుంచి చమురు కొనుగోలును సగానికి సగం తగ్గించి ఉండేవారు కాదు. ఇప్పుడు పరువూ పోయింది. రష్యా నుంచి వచ్చే రాయితీ కూడా లేదని చెబుతున్నారు. చమురుపై ఆంక్షలతో రష్యా ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తామని బహిరంగంగానే ప్రకటించారు. అయినప్పటికీ నాలుగేళ్లుగా కొంత ఇబ్బంది పడినప్పటికీ భారత్ చైనా కొనుగోళ్లతో నిలిచింది. ఇటీవల ట్రంప్ బెదిరించటంతో మన దేశం సగానికి కొనుగోళ్లను తగ్గించింది. హార్ముజ్ జలసంధి దిగ్బంధనంతో అనేక దేశాల నుంచి ఒత్తిడి పెరగటంతో రష్యా చమురు కొనుగోలుకు అమెరికా "అనుమతి" ఇచ్చింది. దీంతో ప్రస్తుతం రోజుకు 15 కోట్ల డాలర్ల మేర పుతిన్ సర్కార్‌కు రాబడి వస్తోంది. పన్నెండు రోజుల తరువాత బ్రిక్స్ కూటమి అధ్యక్ష స్థానం (భారత్)డఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ దాడులు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఖండించింది. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇరాన్ నేతలతో మాట్లాడారు. ఆ తరువాతే మన దేశానికి ఎల్‌పిజి ని తీసుకువచ్చే మూడు ట్యాంకర్లను సురక్షితంగా హార్ముజ్ జలసంధి నుంచి ఇరాన్ అనుమతించింది. మన దేశంపై వచ్చిన ఒత్తిడి, వంట గ్యాస్ సెగ తగిలిన తరువాతగాని మన నేతలకు తత్వం తలకెక్కలేదని చెప్పవచ్చు!

# ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన సీఐ వెంకటయ్య**

పల్లె వెలుగు


స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు పేరుతో మోసం చేసిన దుగ్యాల రఘురామ్ నివాసం రెడ్డిగూడెం అను వ్యక్తిని అరెస్ట్ చేసి సూర్యాపేట ఫస్ట్ అడిషనల్ జెఎఫ్ సి ఎం కోర్టు ముందు హాజరు పరచగా నిందితునికి 14 రోజుల పాటు రిమాండ్ విధించడం జరిగింది .బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.నిందితున్ని కేసు వివరాలు వెల్లడించిన సూర్యాపేట పట్టణ ఇన్స్ పెక్టర్ వెంకటయ్య తెలిపారు .శుక్రవారం విలేకర్ల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పటల్ నందు స్టాఫ్ నర్స్ గా ఉద్యోగాలు ఇప్పిస్తానని సూర్యాపేట జిల్లా కు చెందిన, చుట్టుపక్కల జిల్లాలకు చెందిన సుమారు 60 మంది బాధితుల నుండి 1 కోటి 85 లక్షల వరకు వసూలు చేసి మోసం చేసిన దానికి సంబంధించి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సూర్యాపేటలో నివాసం ఉంటున్న మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిందితుడు ఏ1 దుగ్యాల




రఘురాం వయస్సు 40 సంవత్సరాలు, క్రీడల ఈవెంట్స్ చేస్తున్నాను నాకు పెద్ద పెద్ద నాయకులు పరిచయం ఉన్నారు అని పరిచయం ఏర్పరుచుకున్నాడు. హైదారాబాద్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నందు ఉద్యోగం చేస్తున్న హైదారాబాద్ కు చెందిన నిందితురాలు ఏ2 వాణి తో కలిసి ఉద్యగాలు ఇప్పిస్తాం అని మోసాలు చేస్తున్నారు.ఈ కేసుకు సంబంధించి సూర్యాపేట టౌన్ జమ్మిగడ్డ ప్రాంతానికి చెందిన ఫిర్యాదురాలు హైదరాబాదు నందు స్టాప్ నర్సిగా ఉద్యోగ చేస్తుంది. ఫిర్యాదురాలు కు ఏ1 రఘురాం పెద్ద పెద్ద నాయకులు తెలుసు అని పరిచయం చేసుకున్నాడు. ఫిర్యాదురాలును హైదరాబాద్ నుండి సూర్యాపేటకు బదిలీ చేయించడానికి గాను 20 లక్షల రూపాయలు నిందితుడు రఘురాం తీసుకోవడం జరిగినది. ఫిర్యాదురాలు గతంలో నర్సింగ్ కళాశాలలో పరిచయం ఉన్న కొంతమంది కి రఘురాం ను పరిచయం చేయగా రఘురాం హైదారాబాద్ కు చెందిన రాణి తో కలిసి స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నకిలీ నియమాల పత్రాలను చూపి సుమారు 60 మంది బాధితుల నుండి 1 కోటి 85 లక్షల వసూలు చేసి మోసం చేశారు. దీనికి సంభందించి సూర్యాపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఏ1 నిందితుడు దుగ్యాల రఘురాం ను శుక్రవారం మద్ధిరాల మండలం రెడ్డిగూడెం గ్రామంలో అతని ఇంట్లో అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగినది. నిందితుని నుండి నకిలీ జాబ్ సర్టిఫికెట్స్, సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగినది. మోసం చేసిన డబ్బులతో జల్సాలు చేసినట్లు, 30 లక్షల విలువైన ప్లాట్, 30 లక్షల విలువైన కారు కొనుగోలు చేసినట్లు గుర్తించడం జరిగినది అని సిఐ తెలిపినారు.

# అరకొర పోస్టులకే పరిమితం

పల్లె వెలుగు




కాకినాడ ప్రతినిధి చంద్రబాబు ప్రభుత్వం ఉగాది రోజున విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ వేలాదిమంది నిరుద్యోగులను ఉసూరుమనిపించింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి గురువారం ఉగాది పర్వదినాన ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకటన అరకొర పోస్టులకే పరిమితం కావడంతో నిరాశ తప్పలేదు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది సంఖ్యలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టు క్యాలెండర్‌ను విడుదల చేయలేదని పలువురు నిరుద్యోగులు ఈ సందర్భంగా పెదవి విరుస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీ ప్రకారం ఎట్టకేలకు ఒక్క జాబు క్యాలెండర్‌ను విడుదల చేసి అది కూడా కొన్ని పోస్టులకే పరిమితం చేయడం శోచనీయమని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ విభాగాలలో వేలాది ఖాళీ పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో వివిధ విభాగాల్లో సుమారు 99 వేల ఖాళీ పోస్టులు ఉన్నట్టు చెప్పుకొచ్చారు. కానీ ఆ మేరకు పోస్టుల భర్తీ అంశాన్ని ప్రకటించలేదు. కేవలం 10,060 పోస్టులతో సరిపెట్టడం విస్మయాన్ని కలిగిస్తోందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఉమ్మడి జిల్లాలో ఏటా 40 వేల మందికి పైగా నిరుద్యోగులు తయారవుతున్నారు. గడచిన 12 ఏళ్లలో దాదాపు 5 లక్షల మంది నిరుద్యోగులు తయారయ్యారనేది ఒక అంచనా. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన 10 వేల పోస్టుల్లో ఉమ్మడి జిల్లాలో ఎంత మందికి ఉద్యోగాలు దక్కుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది.ఆశాజనకంగా లేని క్యాలెండర్‌రాష్ట్రంలోని లక్ష లాది నిరుద్యోగ యువత ఎంతో ఆశగా ఎదురుచూసిన జాబ్ క్యాలెండర్ చివరికి తీవ్ర నిరాశే మిగిల్చింది. ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా తమ భవిష్యత్తును బంగారం చేసు కోవాలన్న కలలతో ఉన్న అభ్యర్థులకు ఈ క్యాలెండర్ ఆశా జనకంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రకటనలో పేర్కొన్న పోస్టుల సంఖ్య అరకొరగా ఉండటమే కాకుండా, పలు శాఖల్లో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని పూరించేందుకు స్పష్టమైన ప్రణాళిక కనిపించకపోవడం విమర్శలకు దారి తీసింది. గతేడాది ఇదే ఉగాది రోజున వాలంటీర్ల ఉద్యోగాలపై చంద్రబాబు ప్రకటన చేశారు. ఎవరినీ తొలగించబోమని, అందరికీ ఉద్యోగాలు ఇస్తామని, అంతే కాక రూ.5 వేలు కాక రాబోయే రోజుల్లో రూ.10 వేలు వేతనంగా ఇస్తామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ కూడా వాలంటీర్ల విషయంలో అనేక హామీలను ఇచ్చారు. కానీ రెండేళ్లు గడుస్తున్నా వారిని తిరిగి నియమించే విషయమై ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హోం శాఖలో సుమారు 10 వేల ఖాళీలు ఉన్నాయని స్వయానా హోంమంత్రి, అంతకంటే ముందు డిజిపి కూడా చెప్పుకొచ్చారు. కానీ సంబంధిత శాఖలో ఏవో కొన్నింటిని మాత్రమే భర్తీ చేయనున్నట్టు తాజాగా ప్రకటించారు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో మే, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లుగా తెలిపారు. రాష్ట్రంలో ఆదివాసీలు, వికలాంగుల కోసం స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలని అనేక ఏళ్లుగా పోరాటాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఆదివాసీలు, వికలాంగులు స్పెషల్ డిఎస్‌సి కోసం ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దీనిపై అనేక హామీలను ఇచ్చినా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక డిఎస్‌సిపై ఎటువంటి ప్రకటనా చేయడం లేదని పలువురు వికలాంగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.అభ్యర్థుల అసంతప్తిఅనేక సంవత్సరాలుగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఈ క్యాలెండర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఇది మా ఆశలపై నీళ్లు చల్లినట్టే' అని పలువురు నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం కోసం కోచింగ్ తీసుకుంటూ, పరీక్షలకు సిద్ధమవుతూ గడిపిన సంవత్సరాలు వృథా అవుతున్నాయనే భావన వారిలో పెరుగుతోంది. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఐదేళ్ల కాలంలో కల్పిస్తామని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. అందుకు తగ్గట్లుగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని పలువురు నిరుద్యోగులు విమర్శిస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో చంద్రబాబు ఇప్పటివరకు 6 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామంటూ బోగస్ లెక్కలు చెప్పుకుని రావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఖాళీలను సమగ్రంగా గుర్తించి, స్పష్టమైన టైమ్‌లైన్‌తో నియామక ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# గ్యాస్ కోసం ఏజెన్సీ వద్ద క్యూ

పల్లె వెలుగు



జగ్గంపేట (కాకినాడ) : జగ్గంపేట భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు క్యూ కట్టారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ దిగుమతులు తగ్గాయి. దీంతో కొరత ఏర్పడింది. గ్యాస్ బుక్ చేసి 10 రోజులు కావస్తున్న ఇంటికి రాకపోవడంతో వినియోగదారులే ఏజెన్సీల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గురువారం ఉగాది శెలవు కావడంతో శుక్రవారం గ్యాస్ ఏజెన్సీ వద్ద సిలెండర్లతో క్యూ కట్టారు. అలాగే బుకింగ్ 10 రోజులు కన్నా తక్కువ ఉన్న వారికి ఇవ్వకపోవడంతో వారు ఆగ్రహించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com